

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 206 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 22, జూన్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# సవాళ్లకు.. ప్రతి సవాళ్లు





**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

రాజకీయ నాయకుల ఆధిపత్యపూరులో ప్రజాభివృద్ధి పక్కదారి పడుతుందని డాక్టర్ బరిగెల శివ అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో కొనసాగుతున్న అభివృద్ధిని ప్రజలంతా ఎప్పటికప్పుడు అంచనాలు వేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వాలు కనపరుస్తున్న పరిపాలన తీరు పట్ల ప్రజలు అవిశ్వాసాలను కనపరుస్తుండడం నాయకుల అసమర్ధత పాలనలకు దారితీస్తుందన్నారు. రాజకీయ పదవులు ఆశించిన నాయకులకు బంగపాటు కలగడంతో స్వంత పార్టీలపై వ్యతిరేక స్వరాన్ని లేవనెత్తుతుండడం కొత్త తరపు రాజకీయాలకు తెరలేపుతుందన్నారు. ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో పని చేయాల్సిన

- మిగతా 2లో..

ప్రజాసేవలో బాధ్యత మరుస్తున్న ప్రజా నాయకులు.

ప్రతిపక్ష నాయకుల సవాళ్లకు ప్రభుత్వ నాయకుల ప్రతిసావాళ్ళు.

సొంత పార్టీ ప్రధాన నాయకులు కొరవడుతున్న సఖ్యత.

కుల రాజకీయాలకు పెట్టింది పేరుగా ప్రభుత్వాల పాలనలు.

రాజకీయ ముసుగులో రాటు తేలుతున్న వర్గపోరు.

రహస్యంగా కేసులు కట్టడం బహిరంగంగా బెదిరింపు అరెస్టు చేయడం.

ప్రజాస్వామ్య పద్ధతిలో కొనసాగించాల్సిన పాలనలేనా.!

హరిగోశపడుతున్న ప్రజలను ఆదుకునేది ఎవరు.

హైదరాబాద్ చుట్టూ అభివృద్ధి రాష్ట్రం చుట్టూ సమస్యలు.

అధికార వర్గం నాయక వర్గం వ్యక్తిగత అభివృద్ధి సంక్షేమం కొనసాగిస్తుందా.? : డాక్టర్ బరిగెల శివ





**డాక్టర్ బరిగెల శివ**

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్





# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుక

విశాఖ తీరంలో యోగాసానాలు వేసిన లక్షలాది జనం

ప్రత్యేక అతిథిగా హాజరై యోగాసనాలు వుసిన ప్రధాని

యోగా ప్రపంచాన్ని ఏకం చేసిందని మోడీ వ్యాఖ్య





విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. లక్షలాదిగా జనం తరలివచ్చి ఉత్సాహంగా యోగాలో పాల్గొన్నారు. కిలోటర్ల మేర యోగా చేస్తూ ఉత్సాహంగా కనిపించారు. విశాఖ ఆర్కే బీచ్ వేదికగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకగా ముగిసింది. లక్షలాది మంది సాగర తీరానికి చేరుకుని యోగాసనాలు వేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు సహా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. - విశాఖపట్టణం,జూన్21(జై భీమ్ న్యూస్):



వివరాలు 2లో



2

## గిన్నిస్ రికార్డును సాధించిన యోగాంధ్ర

విశాఖ తీరంలో లక్షలాదిగా యోగాసనాలు

ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని మోడీ

## జీహెచ్ఎంసీలో ఒకేసారి 27మంది బదిలీ

**హైదరాబాద్,జూన్21(జై భీమ్ న్యూస్):**

టౌన్ ప్లానింగ్ విభాగంలో ప్రక్షాళన మొదలుపెట్టారు జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ బల్దియాలో టౌన్ ప్లానింగ్‌లో ఒకేసారి 27 మంది అధికారులను బదిలీ చేస్తూ కమిషనర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆకస్మిక బదిలీలతో టౌన్ ప్లానింగ్ అధికారులు షాక్ అవుతున్న పరిస్థితి. ఆరు జోన్ల పరిధిలో భారీగా అధికారుల బదిలీలు జరిగాయి. ప్రజావాణిలో టౌన్ ప్లానింగ్ అధికారులపై ఫిర్యాదులతో ఫోకస్ పెట్టిన కమిషనర్ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## ఎడ్‌సెట్ ప్రవేశ ఫలితాలు విడుదల

**హైదరాబాద్,జూన్21(జై భీమ్ న్యూస్):**

బీఈడీ కోర్సులో ప్రవేశానికి నిర్వహించిన తెలంగాణ ఎడ్‌సెట్ ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో చైర్మన్ బాలకిష్టారెడ్డి, కాకతీయ వర్సిటీ ఉపకులపతి కె.ప్రతాప్‌రెడ్డి తదితరులు ఫలితాలను విడుదల చేశారు. 32,106 మంది ఎడ్‌సెట్ పరీక్ష రాయగా 30,944 మంది (96.38శాతం) ఉత్తీర్ణత నమోదైంది. ఫస్ట్ ర్యాంక్ గణపతిశాస్త్రి(హైదరాబాద్) 126 మార్కులు, రెండో ర్యాంకు శరత్‌చంద్ర (హైదరాబాద్) 121 మార్కులు, మూడో ర్యాంకు నాగరాజు (వరంగల్) 121 మార్కులు సాధించారు.

## జనాభా పెరుగుదలే అభివృద్ధికి ఆటంకం

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి



వివరాలు 2లో

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా


# సవాళ్లకు ప్రతి సవాళ్లు

మొదటి పేజీ తరువాయి

రాజకీయ నాయకులు ప్రాంతాలవారీగా వర్గపోరును కొనసాగిస్తూ ప్రభుత్వాలకు తలవంపులు తీసుకొస్తున్నారన్నారు.70 సంవత్సరాల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో జరిగిన అభివృద్ధి ఏమిటో గడుస్తున్న 11 సంవత్సరాలుగా ఇటు తెలంగాణ అటు ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్న అభివృద్ధి ఏమిటో ప్రజలు గమనించి తీరుతున్నారన్నారు.ప్రజాభివృద్ధికి ప్రజా సంక్షేమ అభివృద్ధికి ప్రభుత్వాల ఆర్థిక బడ్జెట్ పరిధిలో పని చేస్తున్న నాయకులు ఎవరో వ్యక్తిగతంగా నాయకుల అభివృద్ధి కోసం పని చేస్తున్న వాళ్ళు ఎవరో ప్రజలు పరిశీలిస్తున్నారన్నారు.11 ఏళ్లుగా ఇటు తెలంగాణ రాష్ట్రం అటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో కుప్పలు కుప్పలుగా పెరిగిపోతున్న అప్పులు ఇరు రాష్ట్రాల అభివృద్ధిని ఎటు దారితీస్తాయో తెలియక ప్రజలు అయోమయంలో పడిపోతున్నారన్నారు.ఇరు రాష్ట్రాలలో నాయకులైన, అధికారులైన పరిధి దాటి పరపతి కోసం పాకులాటలు కొనసాగిస్తుండడం వాటికోసం అణిచివేత అనే సూత్రాన్ని పకడ్బందీగా ఉపయోగిస్తూ ప్రశ్నిస్తున్న వ్యక్తులను ప్రతిపక్ష నాయకులను అక్రమంగా కేసులపాలు చేస్తూ జైళ్లకు పంపిస్తున్నారన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పోలీస్ వ్యవస్థ అత్యంత ప్రాధాన్యతను సంపాదించుకొని కేసులు కట్టే విషయంలో ప్రతి పిటీషన్ విచారణ కొనసాగించిన తదుపరి కేసులు కట్టేవాలన్నారు.ప్రస్తుత దినాల్లో తెల్ల కాగితాలపై ఉన్నటువంటి నల్ల అక్షరాలను చూసుకొని కేసులు కట్టే దుర్మార్గమైన స్థితికి పోలీసు వ్యవస్థ దిగజారడం పట్ల ఇరు రాష్ట్రాలలో సుమారు 10 కోట్ల ప్రజలు భయాందోళనలో బతకాల్సిన పరిస్థితి ఎదురవుతుందన్నారు.జీరో ఎఫ్ఐఆర్ అనే సిస్టం భారతదేశ వ్యాప్తంగా ఏ రాష్ట్రాల్లో లేకున్నా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,రాష్ట్రాల్లో అమలుపరుస్తుండడం ప్రజా అణిచివేతకు ఉద్యమకారులు అణిచివేతకు ప్రతిపక్షాలఅణిచి వేతకు పరాకాష్ట కోసం కొనసాగిస్తున్నట్లుగా ఉందన్నారు.అర్హత లేని అధికారులతో కేసులు కట్టిస్తూ న్యాయస్థానాలను తప్పుతోవ పట్టిస్తుండడం సామాన్యులను వేధింపులకు గురి చేయడమేనన్నారు.డబ్బుల కాశపడి పోస్టింగులు కేటాయిస్తున్న నాయకత్వం కొనసాగుతున్నంతకాలం ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ప్రతిపక్షవాదులు ఉద్యమకారులు జర్నలిస్టులు ప్రభుత్వాలు కొనసాగిస్తున్న అణిచివేతను భరించి తీరాల్సిందేనన్నారు.ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు పోలీస్ ఉన్నతాధికారులైన డీజీపీ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి జీరో ఎఫ్ఐర్ అనే సిస్టం తొలగించి విచారణ తదుపరి కేసులు కట్టే సిస్టాన్ని రూపొందించి అనుభవజ్ఞులైన సీఐ స్థాయి అధికారులకు మాత్రమే కేసులు కట్టే బాధ్యతను కల్పిస్తూ ప్రజాస్వామ్యాన్ని సామాన్య ప్రజలకు రక్షణ కల్పించాలన్నారు. న్యాయస్థానాలలో పేరుకుపోతున్న లక్షలకోలిది కేసులన్నీ జీరో ఎఫైర్ పుణ్యమే అని గుర్తుకు చేశారు.ఎస్సై స్థాయి అధికారులు వాళ్లకు నచ్చని వ్యక్తులపై కక్షలు కట్టి మరీ అడ్డమైన కేసులు కడుతున్నారనిరాష్ట్రాల ప్రజలు వాపోతున్నారన్నారు .ప్రభుత్వాలు ఏర్పడినది ప్రజలకు రక్షణ కల్పిస్తూ ప్రజాభివృద్ధిని కొనసాగించడానికే గాని అక్రమంగా అడ్డమైన కేసులన్నీ పెట్టి సామాన్య ప్రజలను చిత్రహింసలకు గురి చేయడానికి కాదన్నారు.గంజాయి స్థావరాలపై డ్రగ్స్ స్థావరాలపై గంజాయి మాఫియాలపై డ్రగ్స్ మాఫియాలపై పోలీసు శాఖలు ఉక్కుపాదం మోపడంలాంటివి ప్రస్తుత దినాల్లో ఎక్కడ కనిపించట్లేదన్నారు.అభివృద్ధి అంతా హైదరాబాద్ చుట్టే జరిగితే అమరావతి చుట్టే జరిగితే మిగతా జిల్లాల పరిస్థితిలో ఏంటని ప్రజలు ప్రశ్నించారన్నారు.లక్షల మంది జీవిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రతిష్టాత్మకమైన పురాతనమైన సెంటర్ జైల్ కూల్చివేసి పక్క జిల్లాలైన ఖమ్మంపై ఆధారపడడం నాలుగు సంవత్సరాలుగా జైలును నిర్మిస్తామని కొత్త మాటలు పలుకుతున్న నాయకులు ఎటుపోయారంటూ సూటిగా అడిగారు.పైగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలలో సొంత పార్టీలో నాయకులే వ్యతిరేక స్వరం లేవనెత్తుతూ ఒకరిపై ఒకరు అవాక్కులు చెవాక్కులు పేల్చుకుంటున్నారన్నారు.ఐఏఎస్ ఐపీఎస్ అధికారుల ఆస్తులు విచ్చలవిడిగా పెరిగిపోతుండడంతో ప్రభుత్వాలకు తలొగ్గుతూ ప్రభుత్వాలు చెప్పుడు చేతుల్లో పనిచేయాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. బెదిరింపులతో అణిచివేతలతో పరిపాలనలు కొనసాగిస్తున్నారు తప్ప ప్రజా సంక్షేమంలో అభివృద్ధి అనుకున్న స్థాయిలో జరగడం లేదని సగానికి పైగా అభివృద్ధి కుంటుపడి కొరవడినట్లుగా కనిపిస్తుందని ప్రభుత్వాలలోని ప్రధాన నాయకులు ఉన్నత అధికారులు పసిగట్టలేకపోతుండడం దానికి భిన్నంగా సంక్షేమ అభివృద్ధి క్షేత్రస్థాయిలో కొనసాగిస్తున్నామని ప్రజలను నమ్మిస్తుండడం వాటికి బదులుగా ప్రతిపక్షాలు ప్రభుత్వాలపై విరుచుకుపడుతుండడం సవాళ్లకు ప్రతి సవాళ్ళను కొనసాగిస్తున్నట్లుగా రాజకీయ వేడి వాతావరణం తెలుగు రాష్ట్రాలలో రూపొందించబడుతూ ప్రజల అభివృద్ధికి విఘాతాలు కలిగించే మార్గాలను కనపరుస్తున్నారన్నారు.ప్రజాసేవను ప్రభుత్వాలకు అనుగుణంగా నిలువుటద్దంలో చూపించే నాయకులకు ప్రజాదరణ ఎప్పుడూ కొదువుండదని తెలుగు రాష్ట్రాల్లో శాసనసభ్యులు మంత్రులు ముఖ్యమంత్రులు ఉపముఖ్యమంత్రులు ప్రభుత్వాలు కొనసాగిస్తున్న అభివృద్ధిపై ప్రజల అవగాహన కోసం శ్వేత పత్రాలు విడుదల చేయాలన్నారు.తెలంగాణ రాష్ట్ర పాలనంత సీఎం రేవంత్ రెడ్డి పై ఆధారపడి కొనసాగుతుండడం సిగ్గుమాలినతనంగా భావించాలన్నారు ఒకరిద్దరు మంత్రులు మినహాయిస్తే రాజకీయ నాయకత్వాన్ని ఆస్వాదించడం కోసమో వ్యక్తిగత అభివృద్ధి కోసం నాయకుల వ్యక్తిగత పరిపాలనలు కొనసాగుతున్నట్లుగా ప్రజలు భావిస్తున్నారన్నారు.ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి మంత్రులంతా ప్రజాపాలనను గాలికి వదిలేసి అబద్ధాల పాలనను ఆచరణలో కొనసాగిస్తున్నారన్నారు.కొంతమంది పోలీస్ ఉన్నతాధికారుల వ్యక్తిగత అనుభవం తెలంగాణ రాష్ట్ర రూపురేఖల్ని ఎప్పటికప్పుడు కాపాడుతూ నిజాయితీని చాటుకుంటున్నారన్నారు.ప్రభుత్వాల తీరు మారకపోతే 2027లో జరగబోయే జమిలి ఎన్నికల్లో భంగపాటు తప్పదని ప్రజల హెచ్చరిస్తున్నారన్నారు.ఇకనైనా అభివృద్ధిలో దూకుడు పెంచుతూ సంక్షేమ పథకాల అమలు లోతైన స్థాయిలో కొనసాగించబడేట విధంగా ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు దృష్టి సారించాలని కోరారు.తెలుగు రాష్ట్రాల్లో విపరీతంగా పెరిగిపోతున్న అప్పుల దృష్ట్యా అభివృద్ధి అదేస్థాయిలో ఎందుకు పెరగడం లేదో ప్రభుత్వాలు అంతర్మధనం చేసుకోవాలన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుక






**విశాఖ తీరంలో యోగాసానాలు వేసిన లక్షలాది జనం**
**ప్రత్యేక అతిథిగా హాజరై యోగాసనాలు వుసిన ప్రధాని**
**యోగా ప్రపంచాన్ని ఏకం చేసిందని మోడీ వ్యాఖ్య**

**విశాఖపట్టణం,జూన్21(జై భీమ్ న్యూస్):**

విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. లక్షలాదిగా జనం తరలివచ్చి ఉత్సాహంగా యోగాలో పాల్గొన్నారు. కిలోటర్ల మేర యోగా చేస్తూ ఉత్సాహంగా కనిపించారు. విశాఖ ఆర్కే బీచ్ వేదికగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకగా ముగిసింది. లక్షలాది మంది సాగర తీరానికి చేరుకుని యోగాసనాలు వేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు సహా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ.. ప్రపంచ రికార్డులు నెలకొల్పడమే లక్ష్యంగా యోగా కార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రధానికి సీఎం చంద్రబాబు జ్ఞాపికను బహూకరించారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ... 'అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యోగా ప్రపంచ దేశాలను ఏకం చేసిందని, ఆ ఘనత భారత్‌కు దక్కిందన్నారు. యోగా దినోత్సవ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతిచ్చాయి. 175 దేశాల్లో యోగా చేయడం సాధారణ విషయం కాదు. యోగా అనేది మానవతను పెంచే సామూహిక పక్రియ అన్నారు.. గత పదేళ్లలో కోట్ల మంది జీవితాల్లో యోగా వెలుగులు నింపింది. గ్రామగ్రామాల్లో యువకులు యోగాను అనుసరిస్తున్నారు. యోగాకు వయసుతో పనిలేదు.. యోగాకు హద్దులు లేవు' అని మోదీ అన్నారు. 'ప్రకృతి సౌందర్యానికి, ప్రగతికి చిరునామా విశాఖపట్నం. ప్రకృతిలో మనిషి భాగస్వామి అని యోగా గుర్తు చేస్తుంది. యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది. యోగా ద్వారా నేను అన్న భావన మనంగా మారుతుంది. మనం అన్న భావన మానవత్వాన్ని పెంచుతుంది. ప్రపంచంలో అశాంతి, అస్థిరత పెరుగుతున్నాయి. యోగా వల్ల శాంతి స్థిరత్వం సాధించవచ్చు' అని మోదీ పేర్కొన్నారు. నెలన్నర రోజుల్లో యోగాంధ్రను విజయవంతం చేయడంలో మంత్రి లోకేశ్ పాత్ర కీలకమైందని.. కొత్త కార్యక్రమాల రూపకల్పనలో ఆయన చొరవ ప్రశంసనీయమని ఈ సందర్భంగా మోదీ కొనియాడారు. 'యోగా కేవలం వ్యాయామం కాదు.. అదొక జీవన విధానం. ఈ ఏడాది విశాఖలో యోగ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం అద్భుతం' అని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు.

## ప్రజల నెత్తిన 500 కోట్లకు ఎపి ఇవి ఎన్‌ఫ్రా టోపీ

**హైదరాబాద్,జూన్ 21(జై భీమ్ న్యూస్):**

పెట్టుబడి పేరుతో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. బై బ్యాక్ పాలసీ ద్వారా అనతి కాలంలోనే ఒకటికి రెండింతలు డబ్బులు ఇస్తామంటూ చెప్పి బాధితులను నట్టేటా ముంచేశారు. ఏవీ ఇన్ఫ్రాక్రాన్ పేరిట ఈ భారీ మోసం చేశారు. దీంతో బాధితులు సైబరాబాద్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఏవీ ఇన్ఫ్రా ఛైర్మన్ విజయ్ గోగుల.. మాదాపూర్ కేంద్రంగా బై బ్యాక్ పేరుతో వసూళ్లు చేపట్టాడు. ఏవీ ఇన్ఫ్రాలో పెట్టుబడి పెట్టిన వారికి డబుల్ అమౌంట్ ఇస్తామని ఇవ్వకపోతే ల్యాండ్ రిజిస్ట్రేన్ చేస్తామని హామీ ఇచ్చాడు. నారాయణఖేడ్, యాదగిరిగుట్ట, బుదేరా తదితర ప్రాంతాల్లో వెంచర్లు ఉన్నాయంటూ నమ్మించాడు. 18 నెలలకు 50శాతం అదనంగా ఇస్తానని చెప్పి చేతులు ఎత్తేశాడు.

# గిన్నిస్ రికార్డును సాధించిన యోగాంధ్ర

**విశాఖ తీరంలో లక్షలాదిగా యోగాసనాలు**
**ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని మోడీ**



**విశాఖపట్టణం,జూన్21(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన 'యోగాంధ్ర-2025' కార్యక్రమం సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పింది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నం వేదికగా నిర్వహించిన ఈ బృహత్ యోగా ప్రదర్శన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా పాల్గొనడంతో ఈ కార్యక్రమం ప్రతిష్ట మరింత పెరిగింది. పదేళ్లుగా ప్రపంచ ప్రజలందరూ జరుపుకుంటున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 11వ ఏడాది కార్యక్రమం ఈసారి ఏపీకి ప్రతిష్టాత్మకమైంది. ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా విశాఖ వేదికగా యోగాడే జరిగింది. ఈ విశేష కార్యక్రమాన్ని ఏ.పి.ప్రభుత్వం రికార్డు స్థాయిలో నిర్వహించింది. ఈ అపూర్వ కార్యక్రమంలో మూడు లక్షలకు పైగా యోగ సాధకులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు. విశాఖ నగరంలోని సుందరమైన రామకృష్ణ బీచ్ నుంచి భీమిలి వరకు విస్తరించిన సుదీర్ఘ మార్గంలో లక్షలాది మంది యోగా సాధకులు ఏకకాలంలో వివిధ యోగాసనాలు వేశారు. క్రమశిక్షణతో, సమన్వయంతో సాగిన ఈ యోగా ప్రదర్శన చూపరులను అబ్బురపరిచింది. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ఒకే చోట, ఒకే సమయంలో యోగా చేయడం ద్వారా గతంలో గుజరాత్‌లోని సూరత్‌లో నమోదైన రికార్డును 'యోగాంధ్ర-2025' అధిగమించడం విశేషం.

# ఓకే కుటుంబానికి చెందిన ఇద్దరు మైనర్ యువతులు ఉరివేసుకొని ఆత్మహత్య




**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

ఉదయగిరి గ్రామం నెల్లూరు జిల్లాకు చెందిన కుటుంబ గత నేల క్రితం బ్రతుకుతెరువు కోసం హైదరాబాద్ రావడం జరిగింది. వినీల(17), అఖిల (16) పెద్ద అమ్మాయి గత మూడు నెలల క్రితం యువకుడుని ప్రేమించి ఇంట్లో నుండి పారిపోవడం జరిగింది. అనంతరం నీకు వయసు లేదు కులాంతర వివాహం వద్దు అని సమక్షంలో అమ్మాయిని తీసుకురావడం జరిగింది. అప్పటినుంచి అక్క చెల్లి ఇద్దరు కూడా అమ్మానాన్నల మాటలు వినకుండా ఇష్టా రాజ్యాంగ వ్యరించడం జరుగుతుంది. మీరు చదువుకోండి ఈ విధంగా చేయడం మంచిది కాదు అని తల్లి తండ్రి మందలించడంతో శనివారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో కిటికీ రెయిలింగ్ కి చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. విషయం తెలుసుకున్న బాలాపూర్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకోనీ మృతదేహాలను ఉస్మానియాకు తరలించారు.

# జనాభా పెరుగుదలే అభివృద్ధికి ఆటంకం

**కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి**

**న్యూఢిల్లీ,జూన్21(జై భీమ్ న్యూస్):**

ఆర్థికంగా దేశం బలపడకపోవడానికి దేశ జాభా కారణమని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అభిప్రాయపడ్డారు. తలసరి ఆదాయం విషయంలో ప్రపంచంలో తొలి పది దేశాల్లో భారత్ ఎందుకు లేదని అడిగిన ఓ ప్రశ్నకు స్పందిస్తూ.. దేశ జనాభా ఇందుకు కారణమన్నారు. జనాభా నియంత్రణను భాషా లేదా మతపరమైన సమస్యగా కాకుండా ఆర్థిక సమస్యగా చూడాలన్నారు. చాలా అభివృద్ధి జరుగుతున్నా.. ఫలితాలు మాత్రం అందరికీ అందడం లేదన్నారు. ఇందుకు జనాభా పెరుగుదలే కారణమన్నారు. గత రెండు పర్యాయాల్లో మోదీ ప్రభుత్వం సాధించిన అనేక విజయాలను ఈ సందర్భంగా గడ్కరీ ప్రస్తావించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తన పాత్రపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత 11 ఏళ్లలో చూసింది కేవలం న్యూస్ రీల్ మాత్రమేనని, అసలైన సినిమా ఇంకా మిగిలే ఉందని వ్యాఖ్యానించారు. ఏదేమైనా తాను చేయాల్సిన పనులను పార్టీ నిర్ణయిస్తుందని, ఏ బాధ్యతలు అప్పగించినా నిర్వర్తించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. 'ఇప్పటివరకు చూసిందంతా న్యూస్ రీల్ మాత్రమే. అసలైన సినిమా ఇంకా ప్రారంభం కాలేదు. కార్యకర్తలు ఏం చేయాలి, బాధ్యతలు ఏంటనే విషయాన్ని పార్టీ నిర్ణయిస్తుంది. పార్టీ అప్పగించిన బాధ్యతలను నేను నిర్వర్తిస్తా. ఇటీవల రోడ్ల పనుల కంటే వ్యవసాయం ఇతర సామాజిక కార్యక్రమాలపై నేను ఎక్కువగా దృష్టి సారిస్తున్నా' అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. 11ఏళ్ల మోదీ పాలన గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన గడ్కరీ.. విదర్భలో రైతుల ఆత్మహత్యలను ఆపేందుకు కృషి చేయాలన్నదే తన కోరిక అన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem



## సంపాదకీయం

# అధికార లేమితే అరచాక చర్యలు !

అధికారంల లేకపోతే ఎంతగా తెగిస్తారనడానికి తెలుగు రాష్ట్రాల్లో ఉన్న విపక్షాలే నిదర్శనం. ఎపిలో అయితే జగన్ తన విధ్వంసక రాజకీయాన్ని మరోమారు ప్రయోగిస్తున్నారు. పల్నాడు పర్యటనలో ఆయన చేసిన హంగామా ఇద్దరి ప్రాణాలు తీసింది. చనిపోయిన ఓ వ్యక్తిని పరామర్శించడానికి వెళ్లే క్రమంలో ఇంత హంగామా అవసరమా అన్నదే సామాన్యుల ప్రశ్న. పరామార్శలకు వెళుతున్నారా లేక...రాజకీయ హంగామాకా అన్నది జగన్ జవాబిచ్చుకోవాలి. జగన్ అధికారంలో ఉండగా ప్యాలెస్ దిగిరాలేదు. సామాన్యుల గోడు పట్టించుకోలేదు. అమరావతి రైతుల ఆందోళనలు వినలేదు. చనిపోయిన వారి గురించి ఆలోచించలేదు. ఇలాంటి మనస్తత్వం ఉన్న జగన్ కేవలం రాజకీయ అధికారమే లక్ష్యంగా ఐదేళ్ల పాలన సాగించారు. తెలంగాణ, ఆంధ్రాలో విపక్షంలో ఉన్న బిఆర్ఎస్, వైకాపాలు తమది ..ఒక్కటే రాగం అన్న చందంగా విమర్శలతో కాలం గడుపుతున్నారు. అప్పుడే కొంపలు అంటుకు పోయాయని, తాము ఉంటే అంటుకునేవి కావన్న రీతిలో గగ్గోలు పెడుతున్న తీరు దారుణంగా ఉంటోంది. తమ పాలనా కాలంలో స్వర్గాన్ఇన భువికి దించామన్న లెవల్లో వీరు ప్రాచరం చేసుకుంటున్నారు. అధికారంలో ఉన్నప్పుడు చెయ్యాల్సిన దురాగతాలన్నీ చేసి ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి, పత్రికా స్వేచ్ఛ గురించి, పోలీసుల వేధింపుల గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. ఇది చాలదన్నట్లు ఇప్పటి కిప్పుడు ఎన్నికలు జరిగితే తమదే అధికారం అని బిఆర్ఎస్ తమ బాకా పత్రికలో కథనాలు రాయించు కుంటోంది. నిజానికి విమర్శలకు కూడా హద్దులు ఉంలాలి. రెండు పార్టీల నేతలు రోజూ ఏదో ఒక అంశం తీసుకుని పదేపదే విమర్శలు చేస్తున్నారు. ఎంతగా అంటే ఒకరోజు మీడియాతో మాట్లాడడం, మరుసటి రోజు దానినే ట్విట్టర్ ద్వారా వల్లించడం, తరవాతి రోజు దానిపై సొంత పత్రికల్లో కథనాలు రాయించడం అలవాటు చేసుకున్నారు.చేతిలో పత్రికలు, బాకా ఛానలళ్లు ఉన్నాయన్న ధైర్యంతో ఏదిపడితే అదే వార్తలుగా మలుస్తున్నారు. ప్రజలసమస్యలు పక్కకు పోయాయి. వారి బాకాలకు ప్రాధాన్యం ఏర్పడింది. నవ్విపోదురు గాక నాకేంటన్న చందంగా .. తమపాలనా కాలంలోని గత పాపాలను ప్రజలు మరచి పోవాలన్న ఏకైక లక్ష్యంతో జంకూగొంకూ లేకుండా విమర్శలతో కాలం గడిపేస్తున్నారు. ఎపిలో జగన్, తెలంగాణలో కెటిఆర్, హరీష్ రావులు ఈ అబద్దాల ప్రచారంలో ఆరితేరారు. తెలంగాణలో ఇప్పుడు కవిత కూడా బలయుదేరారు. పదేళ్లు అధికారం వెలగబెట్టిన సమయంలో గుర్తుకు రాని సమస్యలన్నీ ఇప్పుడే గుర్తుకు వస్తున్నాయి. బిసిలకు రాజ్యాధికారం, రిజర్వేషన్లు, పూలే విగ్రహాలు అన్నీ కవిత నోటినుంచి తన్నుకు వస్తున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు వివిధ మార్గాల్లో సొంత ఆదాయం పెంచుకున్న వీరు ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్న చంద్రబాబును, రేవంత్‌ను అడ్డగోలుగా దోచుకుంటున్నారని గగ్గోలు పెడుతున్నారు. అధికారమంటే దోచుకోవడమే అన్న చందంగా ఐదేళ్లు జగన్, పదేళ్లు బిఆర్ఎస్ నేతలు దోచుకున్న విషయాన్ని ప్రజలు ఇంకా మరచి పోలేదు. ప్రభుత్వ వనరులను,ఖజానాను కొల్లగొట్టి తమ సొంత వనరులు సమకూర్చుకున్న నేతలుగా చరిత్రలో వీరు నిలిచి పోయారు. అసలు ఎపి విభజన జరిగిందే వీరి ఆదాయాలు పెంచడానికి అన్న చందంగా రాష్ట్రాల తీరు మారింది. ఇరు రాష్ట్రాలను అప్పుల్లో ముంచేశారు. మరో పదేళ్లయినా కోలుకోలేని విధంగా కుప్ప చేసి వెళ్లారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితికి తీసుకుని వచ్చారు. ఎపిలో లిక్కర్ పాలసీతో నాసిరకం మద్యం సరఫరా చేసిన జగన్ అడ్డంగా దోచుకున్నారు. ఇసుక, మట్టి మాఫజయాలతో పాటు భూకబ్జాలు చెప్పనక్కరలేదు. నీతి, నిజాయితీ, విలువలు, విశ్వసనీయత వంటి మాటలు వల్లెవేస్తూ.. గతమంతా బంగారు మయం చేశామని ఈ నేతలు చెప్పుకోవడం సిగ్గుచేటు. రాష్ట్ర ప్రయోజనాలను గాలికి వదిలేసిన వైకాపా, బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు ప్రజలపై వల్లమాలిన ప్రేమను ఒలకబోస్తున్న తీరుతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. అయ్యో జర్నలిస్టులంటూ రాగాలు తీస్తున్నారు. జర్నలిస్టులను అంటరానివారిగా చూసిన ఘనత ఈ ఇద్దరు నాయకులకే చెల్లింది. తెలంగాణలో పదేళ్లపాటు జర్నలిస్టులు అనుభవించిన క్షోభ అంతా ఇంతా కాదు. ప్రజలను ఛీదరించుకునే స్థాయికి దిగజారి, వారిని కనీసం దరిచేరకుండా పాలన చేసి, సిఎం ప్రజలను కలవాల్సిన అవసర మేముందని దబాయింపు మటలు మాట్లాడిన కెటిఆర్ ఇప్పుడు నీతులు వల్లిస్తున్నారు. ఎపిలో జగన్‌దీ అదే పరిస్థితి. ప్రతిపక్షంలో కూర్చోవడానికి కూడా సిద్ధంగా లేని నేతలు.. ముఖ్యమంత్రిగా మాత్రమే ఉండాలనుకుంటున్న నేతలను ప్రజలు సమయం చూసి వాతలు పెట్టారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నేత చంద్రబాబు హైదరాబాద్‌లో నివసించడమేమిటని ప్రశ్నించిన జగన్ ఇప్పుడు తాను బెంగళూరులోని ప్యాలెస్‌లో ఎందుకు సేదదీరుతున్నారో చెప్పాలి. అలాగే అసెంబ్లీకి రాని, ప్రజల సమస్యలను పట్టించుకోని ఫామ్‌హౌజ్ కే పరిమితమైన కెసిఆర్ విపక్షనేతగా ఉండాలా అన్నది కూడా ప్రజలు ఆలోచించాలి. మల్లన్నసాగర్‌లో ప్రజల జీవితాను ముంచేసిన కెసిఆర్ బృందం ఇప్పుడు మూసీ మురికి బాధితుల కోసం మొసలి కన్నీరు కారుస్తున్నారు. దోచుకోవడమే పాలన అన్నచందంగా సాగిన వీరి ఆగడాలను భరించలేకే ప్రజలు అధికారం నుంచి దించేశారు. సంక్షేమం పేరిట ప్రజలకు డబ్బు పందేరాలు సాగించి, అదే అభివృద్ధి అని నమ్మించి ఎన్నికల్లో ఓటమి పాలైనా వీరికి జ్ఞానోదయం కలగడం లేదు. ఆనాడు దూరం పెట్టిన ప్రజలపై ఇప్పుడు ఎక్కడలేని మమకారం పుట్టుకొస్తోంది. తెలంగాణలోమూసీ మురికి వదలకూడదు. అక్రమంగా రైతుబంధును అమలు చేసిన తీరును అడ్డుకోరాదు. అక్రమంగా బతుకమ్మ చీరల పేరుతో జరిగిన అన్యాయాలను నిలదీయరాదు. నిరుద్యోగులకు టోపీ పెట్టిన వైనాన్ని నిలదీయరాదు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరం, ధరణి అవినీతుల గురించి మాట్లారాదు. ఈ ఫార్ములా రేసులో అప్పనంగా డబ్బులు దాటిస్తే కేసు పెట్టరాదు. పార్టీల ముసుగులో రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే ముఠాలు తయారయ్యాయి. ఇదంతా చూస్తున్న తెలుగు ప్రజలు మాత్రం ఈ రెండు పార్టీలకు తగిన శాస్తి జరిగిందని సరిపెట్టుకుంటున్నారు. మీడియాపై అక్కసు వెళ్లగక్కిన ఇరు రాష్ట్రాల పెద్దలు ఇప్పుడు మీడియాపై ప్రేమ ఒలక బోస్తున్నారు. ఎపిలో ఇప్పుడు పోలీసు కేసులు, వేధింపులు, పత్రికా స్వేచ్ఛ అంటూ జగన్ అండ్ కో గగ్గోలు పెట్టడం చూస్తే జాలేస్తోంది. అయితే గతంలో అధికారం అడ్డు పెట్టుకుని అక్రమాలకు పాల్పడి, అవినీతికి తెగించి, ఆర్థిక విధ్వంసం సృష్టించిన వారిపై చర్యలు ఉండాల్సిందే. లేనిపక్షంలో అలాంటి వారిలో లెక్కలేనితనం పెరుగుతుంది. తమకేమీ కాదులే అన్న ధీమా రాజకీయ నేతల్లో రాకూడదు. జవాబుదారీతనం తీసుకుని రావాలి. ఇకపోతే గత పదేళ్లలో తెలంగాణను దోపిడీ చేశారని, కాళేశ్వరంను ఎటిఎంలా వాడుకున్నారని గగ్గోలు పెట్టిన బిజెపి నేతలు కూడా బిఆర్ఎస్ నేతలతో కలసి వంతపాడడం శోచనీయం.

## దయాలసిస్ పేషెంట్లకు చేయూత పెన్షన్లు

**హైదరాబాద్,జూన్ 21(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. దయాలసిస్ పేషెంట్లకు చేయుత పెన్షన్లు ఇవ్వడానికి సిద్ధమైంది. మే నెలలో 4021 మంది దయాలసిస్ పేషెంట్లకు పింఛన్లను ప్రజా ప్రభుత్వం మంజూరు చేసింది. దయాలసిస్ పేషెంట్లకు నెలకు ప్రభుత్వం రూ.2016 మంజూరు చేసింది. బీఆర్ఎస్ హయాంలో కేవలం 4011 మందికి మాత్రమే దయాలసిస్ పేషెంట్లకు ఆసరా పింఛన్లు వచ్చేవి. ఒక్క మే నెలలోనే అంతకు మంచి పెన్షన్లను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసింది. మంత్రి సీతక్క చొరవతో నూతన లబ్దిదారులని ప్రభుత్వం ఎంపిక చేస్తోంది.

# ఇరాన్‌లోని అణు కేంద్రాలు, సైనిక స్థావరాలే లక్ష్యం


**ఇజ్రాయిల్ దాడులకు అమెరికా పరోక్ష మద్దతు**

**టెహ్రాన్,జూన్21(జై భీమ్ న్యూస్):**

ఇరాన్‌లోని అణు కేంద్రాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయిల్ భీకర దాడులకు పాల్పడుతోంది. వరుసగా 8వ రోజైన శుక్రవారం కూడా ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య దాడులు కొనసాగుతూనే వున్నాయి. ఇరాన్ అణు, మిలటరీ స్థావరాలే లక్ష్యంగా దాడులకు తెగబడాలని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు తాజాగా ఆదేశాలు జారీ చేశారు. ఇరాన్ ప్రభుత్వ సంస్థలు, కేంద్రాలు, మౌలిక వసతులు, ప్రభుత్వ ఆస్తులే లక్ష్యంగా దాడులను మరింత ఉధృతం చేయాల్సిందిగా ఇప్పటికే ఐడిఎఫ్‌కు, ఇజ్రాయిల్ రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్‌కు కూడా కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమంతో సంబంధమున్న అన్ని అణు కేంద్రాలు, స్థావరాలు, శాస్త్రవేత్తలపై దాడులు కొనసాగించా ల్సిందిగా ఆదేశించారు. ప్రస్తుతం అమలు చేస్తున్న లక్ష్యాలకు అదనంగా వీటిని కూడా చేపట్టాలని కోరారు. రాజధాని టెహరాన్‌లో ప్రభుత్వ కేంద్రాలపై దాడులను ఉధృతం చేయాలని మిలటరీని ఆదేశించినట్లు రక్షణ మంత్రి కట్జ్ చెప్పారు. మరోవైపు యుద్ధాన్ని ఆపేందుకు తీసుకోవాల్సిన దౌత్య చర్యలు, నిర్ణయాలపై చర్చించేందుకు జెనీవాలో యురోపియన్ విదేశాంగ మంత్రులు ఇరాన్ విదేశాంగ మంత్రితో చర్చలు జరుపుతున్నారు. బ్రిటీష్ విదేశాంగమంత్రి డేవిడ్ లామీ జర్మనీ, ఫ్రాన్స్ విదేశాంగ మంత్రులతో కలిసి ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్‌తో భేటీ అయ్యారు. రాబోయే రెండు వారాల్లో దౌత్య పరిష్కారాన్ని కనుగొన డానికే ఈ ప్రయత్నాలన్నీ అని డేవిడ్ వ్యాఖ్యానించారు. ఇజ్రాయిల్ యుద్ధనేరాలకు పాల్పడుతోందని ఇరాన్ మంత్రి అబ్బాస్ విమర్శించారు. ఇప్పటికే జెనీవా వెళ్లిన ఆయన అక్కడ మానవ హక్కుల మండలి సమావేశంలో మాట్లాడారు. ఐక్యరాజ్య సమితి నిబంధనావళిలో ఆర్టికల్ 2ను ఉల్లంఘించి ఇజ్రాయిల్ ఎలాంటి కవ్వింపు చర్యలు లేకుండానే, అత్యంత ఆటవికంగా దాడులకు, దూకుడు చర్యలకు పాల్పడిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవన్నీ యుద్ధ నేరాలేనని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ ఆ దాడులను సమర్ధవంతంగా తిప్పికొడుతోందని చెప్పారు. విధుల్లో లేని సైనిక సిబ్బంది, సామాన్య పౌరులపై కూడా అత్యంత విచక్షణారహితంగా దాడులు జరపడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. టికే యుద్ధం జరుగుతున్నందున ఇక అమెరికాతో అణు చర్చలు జరిపేది లేదని తేల్చి చెప్పారు. ఈ యుద్ధం ఆగనంత కాలం అమెరికాతో చర్చలు జరగవని స్పష్టం చేశారు. దౌత్యానికి, చర్చలకు తావు లేదని అన్నారు. ఇజ్రాయిల్‌ను ఇరాన్ ప్రతిఘటిస్తోంది. ఇజ్రాయిల్‌లోని బీర్షబన్ ప్రాంతంలో ఇరాన్ జరిపిన క్షిపణి దాడుల్లో పలు భవనాలు నేలమట్టమయ్యాయి.

# అంబేద్కర్ "వారసుడు" అరగేట్రం





**నూతన మంత్రివర్గ కేటాయింపుతో అంబేద్కర్ సచివాలయంలో అడుగిడినాడు.**
**దళిత వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేసే అవకాశం దక్కింది.**
**సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అవకాశానికి ఆదర్శంగా నిలవాలి.**
**మంత్రి పదవి అంటే మామూలు విషయం కాదు మన సత్తా ఏంటో చూపించాలి.**
**సీఎంతో పాటు నాయకులందరి మెప్పు పొందాలి.**
**గర్వమైన క్షణం - అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు!**
**నూతన మంత్రిని సన్మానించిన డాక్టర్ బరిగెల శివ బృందం**



**అంబేద్కర్ సచివాలయం జై భీమ్ న్యూస్:-**

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరు మీద ఏర్పాటైన అంబేద్కర్ సచివాలయంలో,మంత్రివర్యులుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన జై భీమ్ సంస్థల ఫౌండర్ , చైర్మన్ డాక్టర్ బరిగెల శివ.ఈ చారిత్రాత్మక వేళ మంత్రివర్యుల నాయకత్వంలో బాబాసాహెబ్ అంబేద్కర్ స్వప్నించిన సామాజిక సమానత్వం, విద్య,ఉద్యోగాల్లో న్యాయం, హక్కుల సాధన అభివృద్ధి దిశగా మరింత వేగంగా ముందుకు పోతుందని విశ్వాసం!తెలిపారు.ఒక్కో హక్కు కోసం ఒక్కో అడుగు ముందుకే! మా పోరాటం, ప్రజల భవిష్యత్తు కోసం!అనే విధంగా మంత్రి పరిపాలన ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.బడుగు బలహీన వర్గాల ఆశయాల కోసం పనిచేయడంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు సదవకాశం లభించిందని దానిని దానిని సద్వినియోగపరచుకోవడంలో ఎక్కడలేని కృషి చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన్ననలు పొందుకోవడమే కాకుండా ప్రజల మెప్పు పొంది అంబేద్కర్ పేరున కలిగిన సచివాలయానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని మనస్ఫూర్తిగా అభినందిస్తూ ఆకాంక్షించారు.ఈ అభినందన కార్యక్రమంలో డాక్టర్ బరిగెల శివతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు ఆవిష్కర్తల శక్తీకరణ

**కృత్రిమ మేధస్సు నైపుణ్యాభివృద్ధికి ఉస్మానియా యూనివర్సిటీ యూసీ ఇ- ఏ ఎస్బిఎమ్ కలిసి ముందడుగు**
**విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న అధికారులు**
**విద్యార్థుల అభివృద్ధి కోసం పనిచేయడంలో విశ్వవిద్యాలయ అభివృద్ధి బాగుంటుంది**
**ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలకు ఎక్కడ లేని ఆదరణ ఉంది**
**యుసిఇకి సంయుక్త ఒప్పందానికి అధిక ప్రాధాన్యతనిచ్చిన ఏ ఎస్బిఎమ్ ఉస్మానియా యూనివర్సిటీ**

**ఉస్మానియా జై భీమ్ న్యూస్:-**

విద్యార్థులకు చేసే అభివృద్ధిలో విశ్వవిద్యాలయం ప్రగతి దాఉంటుందని ఉస్మానియా ఉపకులపతి ఆచార్య కుమార్ తన పరిపాలనలో కొనసాగిస్తూ నిరూపిస్తుండడం ఆదర్శవంతమైనది. విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం విద్యార్థులకు విద్యాపరమైన హక్కులను కల్పించడంలో ఎనలేని కృషి చేస్తుండడం విశ్వవిద్యాలయ అభివృద్ధిని మరో మైలురాయికి చేరువయ్యాలా చేస్తుంది.గురువారం ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన సంయుక్త ఒప్పందం విద్యార్థుల జీవితాలకు విద్యార్థుల విద్య నైపుణ్యాలకు ఎంతగానో దోహాద పడగలదు.అంతేకాకుండా ఉస్మానియా విశ్వవిద్యాలయపు ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మొలుగరం దూరదృష్టి నాయకత్వంలో, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (యూసిఇ), ఓయూ, సాంకేతిక విద్యను మరింత బలపరచే దిశగా కీలకమైన ముందడుగు వేసింది. దీనిలో భాగంగా, ఏఎస్బిఎమ్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ తో భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకొని, విద్యార్థులకు కృత్రిమ మేధస్సు (ఏఐ), యంత్ర అభ్యాసం (ఎమ్ఎల్), డేటా విశ్లేషణ (డేటా అనాలసిస్) వంటి ఆధునిక సాంకేతిక రంగాలలో నైపుణ్యాన్ని అందించేందుకు చర్యలు చేపట్టింది.




ఉస్మానియా ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మొలుగరం యూసిఇతో భాగస్వామ్యం కల్పించిన ఏఎస్బిఎమ్ బృందాన్ని అభినందించారు. అలాగే, ఆధునిక ఏఐ సాంకేతికతలలో ఇంజినీరింగ్ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ముందు తీసుకున్న చర్యలకు కాలేజీని ప్రశంసించారు. జూన్ 20, 2025న, ప్రముఖ అకడమిక్ నాయకులు ఏఎస్బిఎమ్ ప్రతినిధుల సమక్షంలో ఈ భాగస్వామ్య ఒప్పందం (ఎమ్ఓఏ) అధికారికంగా కుదిరింది. ఈ భాగస్వామ్యంతో పరిశ్రమకు అనుగుణమైన సర్టిఫికేషన్ ప్రోగ్రాములు, ప్రాక్టికల్ వర్క్‌షాపులు, అనుభవాధారిత శిక్షణలు నిర్వహించబడనున్నాయి. ఏఎస్బిఎమ్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ సవితా కె. ఆర్. , విద్యా వ్యవస్థ పరిశ్రమ అవసరాల మధ్య ఉన్న గ్యాప్‌ను పూరించాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు. ఈ భాగస్వామ్యం విద్యార్థులను నేటి వేగంగా మారుతున్న టెక్నాలజీ ప్రపంచానికి సిద్ధంగా తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషిస్తుందని ఆమె పేర్కొన్నారు. యూసిఇ ప్రిన్సిపాల్ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ ప్రొ. చంద్ర శేఖర్ పాయిడిమర్రి , పరిశ్రమ-విద్యా సంస్థల మధ్య భాగస్వామ్యం ఆధునిక సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనడంలో ఎంత ముఖ్యమో వివరించారు. ఈ కార్యక్రమం ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కొత్త ఆవిష్కరణల కేంద్రంగా మార్చాలన్న దృష్టిని ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు. యూసిఇ వైస్-ప్రిన్సిపాల్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ ప్రొ. బి. మంగు ఈ భాగస్వామ్యం విద్యార్థుల నైపుణ్యాల పెంపుదలకు, ఉద్యోగ విపణిలో వారు పోటీతత్వంగా నిలబడేందుకు సహాయపడుతుందని అన్నారు. సంప్రదాయ తరగతి గదులకన్నా ఎక్కువగా విద్యార్థులకు అవకాశాలను కల్పించడం ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగ ప్రొఫెసర్ ప్రొ. గడ్డం మల్లేశం, ఈ భాగస్వామ్యం అంతరశాఖల పరిశోధనలకు, మెరుగైన అభ్యాసానికి దోహదపడుతుందని తెలిపారు. ఇది విద్యార్థుల అభివృద్ధికి కొత్త దారులు తెరచుతుందని, భవిష్యత్‌కు సిద్ధమైన ఇంజినీర్లను తీర్చిదిద్దడంలో ఇది ముఖ్యపాత్ర పోషిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# నిత్యం యోగా సాధనతో పని ఒత్తిళ్ళను అధిగమించవచ్చు






పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

ప్రతి నిత్యం యోగా సాధన చేస్తే విధి నిర్వహణలో ఎదురయ్యే పని ఒత్తిళ్ళను అధిగమించవచ్చని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధ్వర్యంలో పోలీస్ పరేడ్ మైదానంలో యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువతి యువకులు, విద్యార్థులు ఉత్సహంగా పాల్గోన్న ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ ముఖ్య అతిధిగా హాజరయినారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మన పూర్వీకులు అందించిన యోగాను ప్రపంచ గుర్తింపు రావడంతో పాటు ప్రపంచ యోగా దినోత్సవారన్ని నిర్వహించుకోవడం భారతీయులుగా మనమందరం గర్వపడాలని, యోగా సాధన చేయడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడంతో మానసికంగా, శారీరకంగా దృఢంగా వుంటామని. అలాగే యోగా అభ్యాసన వలన మన జీవితకాలాన్ని పోడిగించుకోవచ్చని తెలియజేసారు. అనంతరం ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు చెందిన యోగా శిక్షకులతో పోలీస్ కమిషనర్‌తో సహా పోలీస్ అధికారులు, సిబ్బంది విధ్యార్థులు ఉత్సహంగా యోగాసాలు సాధన చేసారు. ఈ కార్యక్రమములో డిసిపిలు షేక్ సలీమా, అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్, బోనాల కిషన్, ప్రభాకర్ రావుతో పాటు ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు ఆర్.ఐలు, ఆర్ఎస్ఐలు ఎస్ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.



# ఆ ద్విచక్ర వాహనంపై 233 ట్రాఫిక్ పెండింగ్ చలాన్లు

కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకన్న





**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కాజీపేట ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ వెంకన్న తన సిబ్బందితో కలసి కాజీపేట చౌరస్తాలో వాహన తనిఖీలో చేసే సమయంలో హన్మకొండ ప్రాంతానికి చెందిన అస్లం అనే వ్యక్తి వాహనానికి సంబందించి పెండింగ్ చలాన్లు తనిఖీ చేయగా ఏకంగా 233 ట్రాఫిక్ చలాన్లను పెండింగ్ లో ఉన్నాయి ఈ చలాన్లు మొత్తం 45,350/- కావడంతో జరిమానా మొత్తం చెల్లించే వరకు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు.

# దళిత యువకుడిపై దారుణ దాడి

తక్షణమే చర్య తీసుకోవాలని డిమాండ్



**యాదగిరి జిల్లా (కర్ణాటక), జై భీమ్ న్యూస్ :**

కర్ణాటక రాష్ట్రంలోని యాదగిరి జిల్లా సురుపుర తాలూకా నాగరల్ గ్రామంలో కుల విద్వేషం యొక్క అమానవీయ సంఘటన జరిగింది. మాదిగ సమాజానికి చెందిన వెనుకబడిన దళిత యువకుడు కష్టపడి చదువుకుని న్యాయవాదిగా స్థిరపడుతున్న సమయంలో, కొంతమంది అగ్రవర్ణ ప్రజలు అతనిని కుల పదాలతో దూషించారు మరియు "నువ్వు ఏం చేస్తున్నావు, నువ్వు మాదిగవి" అని అవమానించారు. సురుపుర పోలీస్ స్టేషన్‌లో యువకుడు ఫిర్యాదు చేసినప్పటికీ, నిందితులను అరెస్టు చేయడంలో జాప్యం జరిగింది. అదే రాత్రి యువకుడి ఇంటిపై దాడి చేసి, అతని ప్రాణాలకు ముప్పు కలిగించిన సంఘటన మన సమాజం యొక్క అసహ్యకరమైన పరిస్థితి దీనిపై స్పందిస్తూ, దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ "ఇటువంటి కుల ఆధారిత దురాగతాలను అణచివేయాలి. మన సమాజంలో దోపిడీకి గురవుతున్న దళిత సమాజంపై జరుగుతున్న దారుణాలను కర్ణాటక ప్రభుత్వం వెంటనే తీవ్రంగా పరిగణించాలి,దోషులను వెంటనే అరెస్టు చేయాలి, బాధిత యువకుడికి మరియు అతని కుటుంబానికి శాశ్వత పోలీసు రక్షణ కల్పించాలి. ఈ కేసును మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన తీవ్రమైన కేసుగా పరిగణించి త్వరగా న్యాయం అందించాలి.కులతత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా శక్తివంతమైన అవగాహన ప్రచారం నిర్వహించాలి."న్యాయం ఆలస్యం అయితే, అది మరొక అన్యాయం అవుతుంది. కర్ణాటక ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలి. కులానికి వ్యతిరేకంగా ఇలాంటి ఘటనను సహించరూ" అని వారు హెచ్చరించారు. ఇటువంటి కుల ఆధారిత దాడులు మరియు మానవ అవమానాలను నిరోధించడం ప్రతి పౌరుడు, ప్రభుత్వం మరియు సమాజం యొక్క బాధ్యత, ఈ విషయంలో అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు గట్టిగా డిమాండ్ చేశారు.

# డ్రగ్స్ రహిత మండలంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా యువత కృషి చేయాలి

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
వాలీబాల్ క్రీడాకారులకు బహుమతుల ప్రధానం
జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్




**తాడ్వాయి, జై భీమ్ న్యూస్**

డ్రగ్స్ ,మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు నిర్మూలనక ప్రతి యువత కృషి చేయాలని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ సూచించారు.శనివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మత్తు మాదకద్రవ్యాల రహిత జిల్లా గా ఏర్పాటు చేయుటకు అందరి సహకారం అవసరమని అన్నారు. ప్రస్తుతం యువత చెడు అలవాట్ల వ్యసనాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.విద్యార్థులు మాదక ద్రవ్యాలు వాడినట్లు తమ దృష్టి కి తీసుక రావాలని, లేదా 1908 టోల్ ఫ్రీ నెంబర్‌కు పిర్యాదు చేయాలని సూచించారు. మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. రాష్ట్రం సరిహద్దు మార్గం ద్వారా వీటిని రవాణా చేసే అవకాశాలు ఉన్నందున కటుదిటమైన చర్యలు చేపట్టాలని,గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎక్కడి నుండి జిల్లాకు చేరుతున్నాయి, ఏయే ప్రాంతాల్లో ఎవరు వీటిని విక్రయిస్తున్నారు,ఎక్కడైనా గంజాయిని అంతర పంటగా సాగు చేస్తున్నారా అనే వివరాలకు పక్కాగా గుర్తిస్తూ,వాటి మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు మత్తు పదార్థాల వినియోగాన్ని నియంత్రించవచ్చని అన్నారు.ఈ దిశగా పోలీస్, ఎక్సైజ్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలి అన్నారు.అనంతరం మండలంలోని 22 యువత వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొనగా గెలుపొందిన క్రీడాకారులకు షిల్డ్ లు, అందజేశారు.ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పి రవీందర్,పసర సిఐ రవీందర్, ములుగు సీఐ, యస్ బి శంకర్,ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి, ట్రైనీ ఎస్ఐ మధుకర్, పోలీస్ సిబ్బంది, యువత తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర విభాగంలో డాక్టరేట్ సాధించిన సంగోజు చంద్రకళ

ఓవైపు విద్య బోధనలు మరోవైపు పరిశోధన
20 ఏళ్ల బోధనలో పట్టు వీడని పరిశోధన చేశారు
పర్యాటక రంగంపై పరిశోధన చేయడం సామాన్యమైన విషయం కాదు
డాక్టర్ చంద్రకళను అభినందించిన పలువురు ఆచార్యులు





OFFICE OF THE CONTROLLER OF EXAMINATIONS
KAKATIYA UNIVERSITY
WARANGAL - 506 009 (TELANGANA)
(Accredited with A+ Grade by NAAC)

No. 50 /Ph.D./E1/KU/2025 Date: 17-06-2025

PRESS NOTE

Mr/Ms. **S. Chandra Kala**, Research Scholar in **History**, Kakatiya University, Warangal, who has presented the thesis entitled "**TOURISM DEVELOPMENT IN HYDERABAD – A STUDY**" has been declared qualified for the Degree of **Doctor of Philosophy** (Ph.D) in **History** of Kakatiya University.

"By Order"

CONTROLLER OF EXAMINATIONS

Copy forwarded for information to:

1. The Registrar, Kakatiya University, Warangal.
2. The Secretary, University Grants Commission, New Delhi-110 002.
3. The Editor, University News, A.I.U., 16 Kotla Marg, New Delhi-110 002.
4. The Dean, Faculty of Social Sciences, KU, Warangal.
5. The Coordinating Officer, U.G.C. Unit, Kakatiya University, Warangal.
6. The Principal, University College , K.U.Wgl.
7. The Chairperson, Board of Studies in History&TM, K.U., Wgl.
8. The Head, Department of History&TM, KU, Wgl.
9. The E X A M I N E R.
10. **Prof. T. Manohar** (Supervisor), Department of History&TM , KU,Wgl.
11. The Nodal Officer, Kakatiya University, Warangal.
12. The Member-in-Charge, University Library, Kakatiya University, Warangal.
13. The Deputy Registrar (Admn.), Kakatiya University, Warangal.
14. The Public Relations Officer, Kakatiya University, Warangal.
15. The Secretary to Vice-Chancellor, Kakatiya University, Warangal.
16. The Documentation Section (E5), Examination Branch, KU, Warangal.
17. The Person concerned (**S. Chandra Kala S/D/o. Satyanarayana**).

(4527)

***

**కాకతీయ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

మదర్ లాంటి చరిత్ర విభాగంలో పాఠ్య బోధనకు కట్టుబడి 20 సంవత్సరాలుగా విద్యాబోధనలు అందిస్తూనే పరిశోధన రంగంలో ప్రావీణ్యతను కొనసాగించి కఠోరమైన అంశాన్ని కల్లకద్దినట్టు పరిశోధన చేసిన సత్ఫలితాల మూలంగా 'డాక్టర్ సంగోజు చంద్రకళకు డాక్టరేట్ లభించడం అభినందనీయం.చరిత్రలో స%శీ%గోజు చంద్రకళకు డాక్టరేట్ కాకతీయ విశ్వవిద్యాలయ పరిశోధకురాలు డాక్టర్ యస్. చంద్రకళ చరిత్రలో డాక్టరేట్ సాధించారు. చరిత్ర విభాగం ఆచార్యులు ప్రొఫెసర్ తాళ్ళపల్లి మనోహర్ గారి పర్యవేక్షణలో హైదరాబాద్ లో పర్యాటక రంగ అభివృద్ధి %-% ఒక పరిశీలన అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ ప్రకటించినట్లు కాకతీయ విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి డా. కట్ల రాజేందర్ తెలిపారు. డాక్టర్ చంద్రకళ వడ్డేపల్లి గ్రామ నివాసి, వీరు గత 20 సంవత్సరాలుగా చరిత్ర విభాగం కాకతీయ విశ్వవిద్యాలయంలో అధ్యాపకురాలుగా పనిచేస్తున్నారు. వీరు పలు జాతీయ సెమినార్లలో పాల్గొని పరిశోధనా పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా చంద్రకళను చరిత్ర విభాగం బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.

# మామునూరు ఏసిపిని కలిసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు

**ఆత్మకూర్ జై భీమ్ న్యూస్:-**



మామునూర్ ఎసిపిగా పదవి బాధ్యతలు చేపట్టిన వెంకటేష్ ను పరకాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఆత్మకూరు మండలం నాగయ్య పల్లి గ్రామానికి చెందిన పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్, మామునూరు ఏసిపి గా పదవి బాధ్యతలు చేపట్టిన వెంకటేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించి శాలువా తో సత్కరించారు. శాంతి భద్రతలకు ఎల్లప్పుడూ సహకరిస్తామని మా యూత్ నాయకులకు కార్యకర్తలకు,సహకరించాలని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ కోరారు.

# భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రాక్షాళన

అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,జూన్21(జై భీమ్ న్యూస్):**

భారాస ప్రభుత్వ హయాంలో భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసే పనిలో ఉన్నట్లు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ధరణితో సర్వనాశనం చేశారని అన్నారు. ఇప్పుడు అన్నీ సవరించి సక్రమమార్గంలో పెట్టే ప్రయత్నంలో ఉన్నామని అన్నారు. రెవెన్యూ సదస్సులు ముగిసిన సందర్భంగా శనివారం అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారని, దశలవారీగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్టు పేర్కొన్నారు. మొదటి విడత ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో, రెండో విడతలో మే 5 నుంచి 28 వరకు 28 మండలాల్లో, మూడో విడతలో ఈనెల 3 నుంచి 20 వరకు మూడో విడతలో సదస్సులు నిర్వహించినట్లు వివరించారు. ఈ మూడు విడతల్లో రాష్ట్ర వ్యాప్తంగా 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించగా 8.58 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి తెలిపారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67వేలు, భద్రాద్రి కొత్తగూడెంలో 61వేలు, వరంగల్‌లో 54 వేలు, జయశంకర్ భూపాలపల్లిలో 48వేలు, నల్గొండలో 42 వేల దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులకు ముందురోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితంగా దరఖాస్తులు ఇచ్చామని, ఎమ్మార్వోల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వచ్చి ఎలాంటి రుసుము లేకుండా దరఖాస్తులను స్వీకరించారని వివరించారు. స్వీకరించిన వాటికి రశీదులు అందజేయడం జరిగిందని, వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. మిగిలిన వాటిని కూడా త్వరితగతిన ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# క్షేత్రస్థాయిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు పటిష్టంగా అమలు కావాలి





**ప్రభుత్వ పథకాల అమలుతోనే అభివృద్ధి, సంక్షేమం**
**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పూర్తిస్థాయి వివరాలతో అధికారులు సమావేశానికి హాజరు కావాలి**
**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**
**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ)సమావేశం**
**సమావేశంలో పాల్గొన్న మండల వైస్ చైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా అధికారులు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలని జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ)ఛైర్మన్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ)సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ వ్యవసాయానికి సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించగా వీటిపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న రైతు భరోసా పథకంతో పాటు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న కృషి సమ్మాన్ నిధి, కృషి సించయ్ యోజన పథకాలు రైతులకు అందే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోని వివిధ మండలాల్లో పామాయిల్ సాగుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని, జిల్లాలో ఎక్కువ మంది రైతులు ఎక్కువమంది రైతులు సాగు చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ సబ్సిడీ ఎక్కువగా ఉన్న పామాయిల్ సాగులో రైతులను ప్రోత్సహించే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు.

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య వైద్య ఆరోగ్యశాఖ అంశాలు సంబంధించి వివరాలను వెల్లడించగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్కువ సంఖ్యలో డెలివరీలు పెరిగే విధంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. పీఎంఆర్ఎఫ్ ఎంతమంది తీసుకుంటున్నారనే వివరాలను, క్యాన్సర్ స్క్రీనింగ్ ద్వారా గుర్తించిన వారి వివరాలను, వారికందిస్తున్న వైద్య సేవలు, కోలుకున్న వారి వివరాలను వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అందజేయాలన్నారు. వచ్చే దిశ మీటింగ్ నాటికి క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశాలు, శాఖలకు సంబంధించిన అన్ని వివరాలు ఉండేలా అధికారులు చూసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన ప్రసూతి సేవలను అందించాలన్నారు. పల్లె, బస్తీ దావఖానాల ద్వారా నాణ్యమైన వైద్య సేవలను అందించాలన్నారు.

శాసన మండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ కార్డుల వినియోగించుకుంటున్న వారి సంఖ్యను ఎంత అన్నది గుర్తించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్కువ శాతం డెలివరీలు అయ్యే విధంగా గ్రామాలలో ఆశా కార్యకర్తల ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి జయంతి మహిళా శిశు సంక్షేమ శాఖ సంబంధించిన వివరాలను వివరించగా దీనిపై ఎంపీ కడియం కావ్య స్పందిస్తూ బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో మరిన్ని అదనపు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆరోగ్యం అంటే శారీరక, మానసిక పరిస్థితులు బాగుండే విధంగా అవగాహన కల్పించాలన్నారు.

కడియం శ్రీహరి మాట్లాడుతూ గర్భిణీలు ఆరోగ్యవంతంగా ఉండేలా, ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనిచ్చేలా వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ ఐసిడిఎస్ ద్వారా బరువు తక్కువగా ఉన్న పిల్లలకు సరైన పోషకాహారాన్ని అందించి సాధారణ స్థితికి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణీలు, బాలింతల సంఖ్యలో వ్యత్యాసం ఉందని, వాటిని సరిచూసుకోవాలని సూచించారు. సఖి కేంద్రం పరిధిలో ఇప్పటివరకు మహిళలు శిశువులకు అందించిన సేవల గురించిన వివరాలుతోపాటు బాధిత మహిళలు, శిశువులకు సంబంధించిన కేసుల వివరాలను అందజేయాలన్నారు. మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, శాఖ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. బాల్యవివాహాలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి అక్షయ పాత్ర ఫౌండేషన్ ద్వారా అంగన్వాడీ కేంద్రాలకు భోజనం ఎలా అందుతుందని, పర్యవేక్షణ చేస్తున్నారా అని జిల్లా సంక్షేమ అధికారిని అడిగి తెలుసుకున్నారు. పోషణ అభియాన్ లో ఏఏ ఆహార పదార్థాలను ఇస్తున్నారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాలపై జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు.

జిల్లా విద్యాశాఖకు సంబంధించిన అంశాలపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం తక్కువగా ఉందని, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం ఎక్కువగా ఉందని, ఇది సరైంది కాదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండేలా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ విద్యా విధానం ప్రకారం స్టూడెంట్ టీచర్ రేషియో ప్రకారం కూడా లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ స్కూల్స్ ప్రారంభించినట్లయితే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు.

మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ మాట్లాడుతూ జిల్లాలో ఎంతమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు తక్కువ కావడానికి కారణాలు ఏంటని అడిగారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ, ప్లే స్కూల్స్ ఎక్కువగా ఉండే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలతో పోటీపడే విధంగా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు ఉన్నప్పటికీ విద్యార్థుల నమోదు శాతం తక్కువగా ఉందన్నారు.

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం తక్కువగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు నమోదు శాఖాన్ని మరింత పెంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన వివిధ కార్యక్రమాలను గురించి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ వివరించగా దీనిపై కడియం శ్రీహరి స్పందిస్తూ రాంపూర్ మడికొండ ప్రాంతాల మధ్య ఉన్న డంపింగ్ యార్డ్ తో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కోసం పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలని. హుజూరాబాద్ ప్రాంతం వైపు డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రతిపాదన ఉందని, దీనిపై పరిశీలన చేయాలని కమిషనర్ కు సూచించారు. అమృత్ పథకం గురించి మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ మాట్లాడుతూ అమృత్ పథకం కింద నిధులు ఉన్నాయని, అదేవిధంగా స్మార్ట్ సిటీ పనులను పూర్తి చేయాలన్నారు. ఎంపీ కడియం కావ్య స్పందిస్తూ అమృత్ 2.0 నిధులు తక్కువగా ఉన్నాయని అన్నారు. మైనింగ్ శాఖకు సంబంధించి ఏడి రవిశంకర్ వివరాలను వెల్లడించగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మండలి వైస్ ఛైర్మెన్ బండా ప్రకాష్ మాట్లాడారు. వివిధ శాఖల అధికారులతో సమీక్ష అనంతరం దిశ కమిటీ ఛైర్మన్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా నిధులు వచ్చే అవకాశం ఉన్నందువలన వచ్చే దిశ కమిటీ సమావేశంలో వివిధ శాఖల అధికారులతో పాటు రైల్వే, పర్యాటక, దేవాదాయ, ఆర్కియాలజీ శాఖలు, యూనివర్సిటీ అధికారులు పాల్గొనాలన్నారు. జులై 21న పార్లమెంట్ సమావేశాలు ఉన్నందువలన వివిధ శాఖల అధికారులతో అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ పథకాల ద్వారా ఇప్పటివరకు వచ్చిన నిధులు, ఇంకా రావాల్సిన వాటిపై అధికారులను పూర్తి సమాచారం అడిగి తెలుసుకుంటున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు చేసేందుకు కేంద్ర మంత్రులను కూడా కలిసే అవకాశం ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఆయా శాఖలు తమకు సమాచారం ఇచ్చినట్లయితే వాటిని పరిశీలించిన తదుపరి అమలు చేసేందుకు ఉపయోగపడుతుందన్నారు. వచ్చే దిశ కమిటీ సమావేశం నాటికి సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, వాటి స్థితిగతులపై పూర్తిస్థాయి నివేదికలతో పాల్గొనాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ఏవేవి ఉన్నాయి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి తులనాత్మక పరిశీలన చేసి వాటి పూర్తిస్థాయి వివరాలతో సమావేశంలో పాల్గొనాలన్నారు. సమావేశం ముందునాటి రోజు వరకు సంబంధిత శాఖల అధికారులు అన్ని వివరాలతో హాజరుకావాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ దిశ కమిటీ సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలు, అమలు జరుగుతున్న తీరు, వాటి పురోగతి.. ఇలా అన్ని వివరాలతో సమావేశానికి హాజరై వెల్లడించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా అధ్యక్షులు బాస్కె నాగరాజు ఆధ్వర్యంలో బీఎస్పీ పార్టీలో చేరిన భర్త పురం జాన్



**జై భీమ్, జూన్ 21 వరంగల్**

కాన్సిరాం తో ప్రయాణం చేసిన భర్తపురం జాన్ మళ్లీ తిరిగి పార్టీలో చేరడం శుభ పరిణయం బీఎస్పీ పార్టీతోనే రాజ్యాధికారం దిశగా నా వంతు సలహాలు సూచనలు ఇస్తాను గడపగడపకు బీఎస్పీ జెండాను తీసుకు వెళ్తాను బిసి ఎస్సీ ఎస్టీ మత మైనారిటీ పార్టీ బీఎస్పీ పార్టీ తప్ప ఏ పార్టీ లేదు కాంగ్రెస్ బిజెపి అగ్రవర్ణాల పార్టీలు 40 సంవత్సరాల నుండి బీఎస్పీ పార్టీని అడుగడుగునా అనిచివేస్తూ ఉన్నారు రాబోయే రోజులు బహుజనులందరికీ బీఎస్పీ పార్టీ ఒక్కటే సమన్యాయం చేసే పార్టీ అని తెలుసుకొని బీఎస్పీ పార్టీలో చేరే సమయం ఆసన్నమైంది బహుజనులందరూ బీఎస్పీ పార్టీని అక్కున చేర్చుకుంటారని వ్యాఖ్యానించారు శనివారం వరంగల్ దేశాయిపేటలో జిల్లా అధ్యక్షులు బస్కే నాగరాజు ఆధ్వర్యంలో పార్టీలో చేరిన భర్తపురం జాన్ ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్ కుమార్ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పోలేపాక శ్రీధర్ పాల్గొన్నారు

## ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ప్రవేశాల నమోదు పెరగాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, వివిధ సంక్షేమ గురుకుల కళాశాలలో విద్యార్థుల నమోదు శాతం, రవాణా సదుపాయం, గురుకుల కళాశాలల్లో ఏర్పాటు చేయాల్సిన వసతుల కల్పనపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాలల్లో ఎంతమంది విద్యార్థులు చేరారు, ఇంకా ఎంత మంది చేరనున్నారు, ఏయే కళాశాలల్లో ఎంత మంది విద్యార్థుల సంఖ్య ఉంది, ఎంత మంది బోధనా సిబ్బంది ఉన్నారు, గురుకులాల్లో గత విద్యా సంవత్సరంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, జూనియర్ కళాశాలలకు సమీపంలో ఎన్ని గురుకుల హాస్టల్స్ ఉన్నాయి, కళాశాలలకు బస్ సౌకర్యాలు ఉన్నాయా అని అధికారులు, ప్రిన్సిపాల్స్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉండాలని అన్నారు. విద్యార్థుల సంఖ్యను బట్టి కళాశాలలకు సమీపంలో ఉన్న హాస్టల్స్ లో ఇంకా సీట్లు పెంచేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఏయే కళాశాలల్లో చేరారనే వివరాలను తనకు వారం రోజుల్లో నివేదికను అందజేయాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోపాల్ మాట్లాడుతూ జిల్లాలో 9 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయని తెలిపారు. జూనియర్ కళాశాలల్లో ఇప్పటి వరకూ 1867 ప్రవేశాల సంఖ్య నమోదైయిందన్నారు. ఇంకా నమోదు శాతం పెరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ వెల్ఫేర్ డిడి నిర్మల, ట్రైబల్ వెల్ఫేర్ డిడి ప్రేమ కళ, బీసీ వెల్ఫేర్ డిడి లక్ష్మణ్, ఆర్టీసీ ఆర్ ఎం ధరమ్ సింగ్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## టీజీ ఎడ్.సెట్ - 25 పలితాలను వెల్లడి

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

టీజీ ఎడ్.సెట్ %-% 25 పలితాలను హైదరాబాద్ లోని ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో చైర్మన్ ఆచార్య వి. బాలకిష్టా రెడ్డి, కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, టీజీ ఎడ్.సెట్ %-% 25 చైర్మన్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, టీజీ ఎడ్.సెట్ %-% 25 కన్వీనర్ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి తో కలిసి 21వ తేది మద్యహ్నం విడుదల చేసారు, ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, డీన్, ఆచార్య ఎన్. రామనాద్ కిషన్, ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ లు ఆచార్య పురుషోత్తం, ఆచార్య మహమూద్, ఉన్నత విద్య మండలి సెక్రటరీ ఆచార్య శ్రీరాం వెంకటేష్ తదితరాలు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ యోగా దినోత్సవంలో కేంద్ర గ్రంధాలయంలో పుస్తక ప్రదర్శన ప్రారంభించిన డాక్టర్. కే. భిక్షాలు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

అంతర్జాతీయ యోగా దినోత్సవం (ఐడీవై)- 2025 సందర్భంగా, ఒక భూమి కోసం ఒక ఆరోగ్యం కోసం యోగా అనే థీమ్‌తో కేయూలోని యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీ, యూనివర్సిటీ లైబ్రరీ ప్రాంగణంలో స్ట్రెచింగ్ ది స్ట్రెస్ అవే యోగా ఫర్ ఆల్ అనే సెషన్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమం ప్రత్యేకంగా విశ్వవిద్యాలయ పాఠకులు, విద్యార్థుల కోసం ఉద్దేశించబడింది, దీని ద్వారా వారి మానసిక మరియు శారీరక శ్రేయస్సును పెంపొందించడానికి, వారి ఒత్తిడిని నిర్వహించడానికి యోగా సాధనను పెంపొందించుకోవచ్చు. కేరళలోని శివానంద యోగా వేందాంత్ సెంటర్‌లో యోగా ట్రైనర్ శిక్షణ పొందిన టీచర్ (అడ్వాన్స్‌డ్ టీచర్ ట్రైనింగ్) ఆర్. గీతా వాణి ఐడీవై కి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఒత్తిడి ప్రభావం మరియు యోగా అంటే ధ్యానం, ప్రాణాయామం, ఆసనాలు, ఒత్తిడిని నివారించేందుకు ఎలా సహాయపడతాయో ఆమె మాట్లాడారు. కొన్ని సాధారణ ఆసనాలు, శ్వాస పద్ధతులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి మెంబర్ - ఇన్ - ఛార్జ్ డాక్టర్ బి. రాధిక రాణి అధ్యక్షత వహించారు, ఆమె ఐడీ యొక్క ప్రాముఖ్యత మరియు ఒత్తిడి సమస్యలపై గురించి మాట్లాడారు. యూనివర్సిటీ లైబ్రరీ ఇన్‌చార్జ్ శ్రీ పి. ఇసాక్ ప్రభాకర్ వందన సమర్పణ గావించారు. గ్రంథాలయ సిబ్బంది వి. బ్రహ్మాచారి, యు. రాజు, ఎస్. వెంకటేశ్వర్లు, టి. రవీందర్ తదితరులు హాజరయ్యారు. అదే విధంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, యోగా పుస్తక ప్రదర్శన నిర్వహించబడింది మరియు విశ్వవిద్యాలయ లైబ్రరీలో యోగాపై దాదాపు 40 పుస్తకాలు ప్రదర్శించబడ్డాయి. యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ %ఢ% టెక్నాలజీ ఫర్ ఉమెన్ డాక్టర్ కె. భిక్షాలు పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. రోజువారీ జీవితంలో యోగా యొక్క ప్రాముఖ్యతపై ఆయన మాట్లాడారు. మరియు విశ్వవిద్యాలయ లైబ్రరీ పేజీలో దాదాపు డెబ్బై 70 ఓపెన్ యాక్సెస్ పుస్తకాలు, జర్నల్స్ (ఉచితం) అందుబాటులో ఉన్నాయి.



జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

# చోటే చోర్‌కి బడే చోర్ మద్దతు ఇవ్వడం హాస్యాస్పదం

**బెదిరిస్తారు, దోచుకుంటారు, మోసం చేస్తారు అడిగితే జై తెలంగాణ ఉద్యమం పేరుతో ముందుకు వస్తారు**

**పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్ కి ముఖ్యమంత్రికి సంబంధం ఉందా**

**మీడియా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు నాయిని, రేవూరిలు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి జై తెలంగాణ నినాదం ఎత్తడం సిగ్గుచేటని ఉద్యమాల పేరుతో ప్రజలను నాడు మోసం చేసి నేడు డబ్బుల కోసం బెదిరింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అన్నారు. శనివారం రోజున హనుమకొండ డీసీసీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. పాలించిన పదేళ్లలో ఎన్నో అక్రమాలకు పాల్పడ్డారు,దేశంలో అతిపెద్ద ఫోన్ టాంపరింగ్ చేసి నిజరాజకీయ తెరలేపారని మండిపడ్డారు. దేశం కోసం పోరాడిన యోధుల మాదిరిగా చట్టాన్ని అపహాస్యం చేయడం సరికాదన్నారు. చేసిన పాపలపై అరెస్ట్ చేస్తే ఉద్యమం కార్డ్ అడ్డుపెట్టుకుని చెలరేగడం చాలా సిగ్గుచేటు అన్నారు. గతంలో ప్రజల పక్షాన నిలిచిన ప్రతిసారి అక్రమంగా అరెస్టులు చేసి జైల్లో పెడితే ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికైనా చట్టప్రకారంగా ఈ చీడపురుగులను శిక్షించాలని అధికారులను కోరారు. మీరు చేసిన తప్పులను చట్టపరంగా చర్యలు తీసుకుంటుంటే మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అక్కసు వెళ్లగక్కుతున్నారని మండిపడ్డారు.మీ పదేళ్ల పాలనకు ప్రజలకు పక్కన పెట్టిన,పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్న వచ్చిన ఇసుమంతైనా సిగ్గులేదని అన్నారు. మిగిలిన ఎంపీలు కూడా తమ అవినీతి బహిర్గతం కావొద్దనే నెపంతో పార్టీలో ఉన్నారని ఎద్దేవాచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పసునూరి దయాకర్, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ మరియు కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్,సయ్యద్ విజయశ్రీ రాజాలి, మామిండ్ల రాజు యాదవ్,కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ధౌటం ఝాన్సీ రాణి రవీందర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మా రెడ్డి, అంబేద్కర్ రాజు, బంక సంపత్ యాదవ్, నాయకులు గుంటి స్వప్న,స్రవంతి, డివిజన్ అధ్యక్షులు కొండ నాగరాజు, కుమార్ యాదవ్, మనోహర్,సతీష్, పూర్ణ, అస్గర్, గౌస్ పాషా, రొమేష్ మాడిశెట్టి సతీష్, రంగు సుధీర్,ఆరూరి సాంబయ్య మరియు ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# విహార యాత్ర టూర్ ప్యాకేజ్ గోడపత్రిక ఆవిష్కరణ

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆధ్వర్యంలో విహార యాత్ర టూర్ ప్యాకేజ్ గోడపత్రిక, పాంప్లెట్స్ ను ఆవిష్క రించడం జరిగింది. ఈ నెల 27రోజున ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేయడం జరిగింది, కావున వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రైసిటికి సంబంధించిన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరడం జరిగినది. ఈ యొక్క సమావేశంలో హనుమకొండ డిపో మేనేజర్ బి ధరమ్ సింగ్, సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# యోగా భారతీయ వారసత్వ సంపద







**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**హనుమకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వేయి స్తంభాల దేవాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొన్న ఎంపీ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తదితరులు. యోగా భారతీయ వారసత్వ సంపద అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హనుమకొండలోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలో ఆయుష్, పురావస్తు, వైద్య ఆరోగ్యశాఖల ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, యోగా గురువులు, యోగా సాధకులు, ఎన్సిసి కేడేట్లు, తదితరులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో యోగాకు సంబంధించిన పలు ఆసనాలను వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ యోగాను ఐక్యరాజ్యసమితి 177 దేశాల అనుమతితో జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందన్నారు. యోగాను అంతర్జాతీయ దినోత్సవం నిర్వహించడం భారతీయులందరికీ గర్వకారణమన్నారు. యోగా ద్వారా శరీరము, మనసు, ఆత్మ ఏకమై మనలో పాజిటివిటీని పెంపొందిస్తుందని, నెగిటివిటీ ని దూరం చేస్తుందన్నారు. యోగా ద్వారా మంచి ఆలోచనా దృక్పథం ఏర్పడుతుందన్నారు. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగా శిక్షణ కేంద్రాల సమాచారం అందించినట్లయితే యోగా నేర్చుకోవాలి అనుకునే వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. యోగా సాధన చేయడం ద్వారా శరీరం వింటుందన్నారు. యోగా చేయకపోతే శరీరం చెప్పినట్టు వినాల్సి వస్తుందన్నారు. మనల్ని మనం కాపాడుకోవడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మన పూర్వీకులు మన శరీరంలోని ప్రతి అవయవాన్ని కదిలించి, ప్రసరణను మెరుగుపరిచే అద్భుతమైన యోగాను మనకు అందించారని పేర్కొన్నారు. అనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ కనబరచాలని పేర్కొన్నారు. ఆరోగ్య సంరక్షణకు ప్రతి ఒక్కరూ యోగా, వ్యాయామం తప్పనిసరిగా చేయాలన్నారు. యోగా శిక్షణకు మరిన్ని కేంద్రాల్లో అందుబాటులోకి రావాలన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి గ్రూప్ కమాండర్ కల్నల్, వీర్ చక్ర అవార్డు గ్రహీత సచిన్ నింబాల్కర్, హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ఇతర శాఖల అధికారులు, యోగా గురువులు, సాధకులు పాల్గొన్నారు.

# యోగా డే సక్సెస్ కావడం ఆనందదాయకం

**కలెక్టర్ కృషిని అభినందించిన సిఎం చంద్రబాబు**

**అమరావతి,జూన్21(జై భీమ్ న్యూస్):**

విశాఖ కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. యోగా డేను ఘనంగా నిర్వహించడంలో కీలకపాత్ర పోషించారని అభినందించారు. యోగా డే నిర్వహణలో కలెక్టర్ కృషి, ప్రణాళిక అమలుకు సీఎం కితాబిచ్చారు. కార్యక్రమం విజయవంతం కావడంలో అధికారులు కీలక పాత్ర పోషించారని, కూటమి నేతలు సమన్వయంతో పనిచేశారని కొనియాడారు. ఇవాళ విశాఖలో నిర్వహించిన యోగాంధ్ర వేడుకలో 3,02,087 మంది పాల్గొన్నారని ప్రభుత్వం నిర్ధారించింది. ఒకేసారి రెండు గిన్నిస్ రికార్డులు సృష్టించటం ఇదే ప్రథమమని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రజా చైతన్యంతోనే ఈ విజయం సాధించామని హర్షం వ్యక్తంచేశారు. ప్రకృతి కూడా కరుణించిందన్నారు. 20రోజుల క్రితం వర్షం పడుతుందనే సమాచారంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని వివరించారు. ఇంత పెద్ద వేడుకను చిన్న ఇబ్బంది కూడా లేకుండా సాంకేతికత సాయంతో విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం విశాఖ సాగర తీరంలో ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా సందర్భంగా వైజాగ్ సాగర తీరంలో ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 'యోగాంధ్ర' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రసగించారు. యోగా విశిష్టతపై మాట్లాడారు. యోగాను ప్రపంచానికి పరిచయం చేసిందే ప్రధాన మంత్రి మోదీ అని.. ఆయన కృషి వల్లే ఈ రోజు 130 దేశాలు యోగా డే నిర్వహిస్తున్నాయని అన్నారు. హిస్టరీ రాయాలన్న..ఏ రికార్డు బ్రేక్ చేయాలన్న మోదీకే సాధ్యమంటూ ప్రధానిపై ప్రశంసల జల్లు కురిపించారు.

## ఈనెల 16 నుండి 31 వరకు జిల్లాలో అన్ని ఆరోగ్య కేంద్రాలలో స్టాఫ్ ది డయేరియా కార్యక్రమాలు

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**



కలెక్టర్ సమావేశ మందిరంలో శనివారం రోజున స్టాప్ ద డయేరియా కార్యక్రమం పై కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ వరంగల్ అధ్యక్షతన వివిధ శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమము ఈనెల 16 నుండి 31 వరకు జిల్లాలో అన్ని ఆరోగ్య కేంద్రాలలో నిర్వహిస్తున్నామని తెలిపినారు. ప్రతి ప్రభుత్వ పాఠశాల ప్రైవేటు పాఠశాలల్లో కూడా డయేరియా పై అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరినారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వైద్య ఆరోగ్య సేవలు వినియోగించుకొని డయేరియా వ్యాధికి గురికాకుండా ఉండాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ జిల్లాలో 78,840 ఐదు సంవత్సరాల లోపు మంది పిల్లలు ఉన్నారు. కాబట్టి ప్రతి శిశువుకు ఈ క్రింది లక్షణాలు తీవ్రనీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, వాంటింగ్స్, అస్వస్థత, మగతగా ఉండడం, జ్వరము ఉన్నట్లయితే వారికి ఓఆర్ఎస్ ద్రావణంతో పాటు జింక్ టాబ్లెట్లు లేదా సిరప్ ఇస్తామని, జిల్లాలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు రెండు లక్షలు జింక్ టాబ్లెట్లు 25000 జింక్ సిరప్ బాటిల్స్ 2350 అందుబాటులో ఉన్నాయన్నారు. ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది ఓఆర్ఎస్ తయారు చేయు విధానము, జింకు తీసుకునే విధానమును గృహ సందర్శనకు వెళ్ళినప్పుడు తెలియజేస్తున్నారని, ప్రజలకు నిరంతరము ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నామని వివరించినారు. సాధారణంగా వర్షాకాలంలో కలుషితమైన నీరు కలుషితమైన ఆహారము వ్యక్తిగత పరిశుభ్రత లేకపోవడం వలన ఈగల వలన ఈ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని తెలిపారు. పై లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సహాయంతో తగిన చికిత్సలు తీసుకోవాలని, వివిధ శాఖలు వైద్య ఆరోగ్యశాఖతో సమన్వయపరచుకొని ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డిఎండిహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆచార్య, డాక్టర్ అర్చన, డాక్టర్ విజయకుమార్, మున్సిపాలిటీ ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, వర్ధన్నపేట మున్సిపాలిటీ కమిషనర్ సుధీర్ ,సి డబ్ల్యూ ఓ రాజమణి, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ నుండి వచ్చిన సుజన్ తేజ, డి ఆర్ డి సూపరింటెండెంట్ భవాని, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## తొలిరోజు వరంగల్ కమిషనరేట్ లో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన వారోత్సవాలు

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**




రాష్ట్రాన్ని మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా గుర్తింపు సాధించేందుకు గాను తెలంగాణ యాంటీ నార్కోటిక్ వింగ్ ఆధ్వర్యంలో నిన్నటి నుండి ఈ నెల 26వ తేది వరకు మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా యోగా దినోత్స వేడుకల సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంకు వచ్చిన యువతతో పాటు, విధ్యార్ధులకు వరంగల్ నార్కోటిక్ పోలీస్ స్టేషన్ డి.ఎస్పీ సైదులు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించడంతో పాటు, మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే నష్టాలపై డి.ఎస్పీ వివరించారు. అనంతరం మత్తు పదార్థాల వ్యతిరేకంగా పనిచేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ యాంటీ నార్కోటిక బ్యూరో అధ్వర్యంలో నేను మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పనిచేసే సైనికుడిని అంటూ ఏర్పాటు ఏర్పాటు చేసిన ఫోటో బూత్‌ల వద్ద వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్‌తో పాటు పోలీస్ అధికారులు విద్యార్థులు ఉత్సహంగా ఫోటోలు దిగారు.

## గంజాయి సేవిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్డిపురం విజయలక్ష్మి కాలనీ శివారులో గంజాయి సేవిస్తున్న ఇద్దరు యువకులని సబ్ ఇన్స్పెక్టర్ రవీందర్ ఆధ్వర్యంలో అరెస్టు చేశారు. మహారాష్ట్రకు చెందిన ఫరీద్ ఖాన్ అనే వ్యక్తి నుండి గంజాయి కొనుగోలు చేసి సేకరించడమే కాకా కాజీపేట రైల్వే స్టేషన్ ప్రాంతాలలో విక్రయిస్తున్నామని ఇద్దరు నిందితులు ఒప్పుకోవడంతో వారిని పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు.

## ఎయిరిండియా విమానప్రమాదంలో భద్రతా లోపం

**న్యూఢిల్లీ,జూన్21(జై భీమ్ న్యూస్):**

గత గురువారం గుజరాత్‌లో ఘోర విమాన ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. దేశీయ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో బిల్డింగ్‌పై కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో 270 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. భద్రతా లోపానికి కారణమైన ముగ్గురు ఉద్యోగులను తొలగించాలని ఎయిర్ ఇండియాను ఆదేశించింది. ఈ విషయాన్ని సంబంధిత వర్గాలు శనివారం వెల్లడించాయి. ఆ ముగ్గురు అధికారుల్లో ఎయిర్‌లైన్ డివిజనల్ వైస్ ప్రెసిడెంట్ కూడా ఉన్నట్లు తెలిసింది. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా విమానం ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలోని ఓ బిల్డింగ్‌పై కుప్పకూలిన విషయం తెలిసిందే. విమానం కూలిన అనంతరం 1,000 డిగ్రీల ఉష్ణోగ్రతతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటలో మొత్తం 270 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. ఇక ఈ ఘటనలో మృతదేహాల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది.

# భద్రకాళి అమ్మవారి దేవాలయంలో ధర్మకర్తల మండలికి ప్రమాణ స్వీకారం



**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానానికి ఒక సంవత్సర కాలపరిమితికి తెలంగాణా ప్రభుత్వంచే నియమించబడిన ధర్మకర్తల మండలికి తేదీ 21-06-2025 ఉదయం గం॥ 11-30 ని?లకు ప్రమాణ స్వీకారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. దేవాదాయ శాఖ కమీషనర్ ఉత్తర్వులు మేరకు ఆలయ కార్యనిర్వహణాధికారి, సహాయ కమీషనర్ శేషభారతి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో ధర్మకర్తలచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ ధర్మకర్తల మండలికి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త డా. బి. శివసుబ్రహ్మణ్యంని అధ్యక్షులుగాను, ధర్మకర్తలుగా తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి. ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోతుకూరి మయూరి, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ, పాలడుగు ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ రావు, ఎక్స్ ఆఫీషియో మెంబర్ శ్రీ పార్నంది నర్సింహమూర్తిలచే నిబంధనల మేరకు ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం పూర్తయిన వెంటనే ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి ధర్మకర్తలందరినీ అభినందిస్తూ కండువా కప్పి సత్కరించారు. అనంతరం నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ధర్మకర్తలందరూ దేవస్థాన చైర్మన్ తో కలసి దేవస్థాన అభివృద్ధికి కృషి చేయాలని ఈఓ మరియు అర్చకులు, సిబ్బంది సమన్వయంతో ఆలయ వ్యవహారాలు ధర్మబద్ధంగా నిర్వహించాలని, ఆలయంలోని ఆచార సంప్రదాయాలకు భంగం కలిగే విధంగా వ్యవహరించకూడదని ఆలయ ప్రాంగణంలో ఆలయ పరిపాలనా నిర్వహణలో రాజకీయాలకు తావియ్యకుండా ఆలయ సర్వతోముఖాభివృద్ధికి కృషిచేయాలని సభాముఖంగా ధర్మకర్తలను కోరారు. అట్లాగే ఉత్సవాల్లో ముందుండి భక్తులకు ఎలాంటి అసౌకర్యములు కలుగకుండా. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. అనంతరం కొత్తగా నియమింపబడిన ధర్మకర్తలను అభిమానులు పూలమాలలతో, శాలువలతో, పుష్పగుచ్చాలతో ముంచెత్తారు. అలాగే దేవీ నవరాత్రులు మరియు భక్తులు రద్దీగా ఉన్న సందర్భాలలో ట్రాఫిక్ నియంత్రణలో ఎటువంటి అసౌకర్యములు కలుగకుండా ట్రాఫిక్ నియంత్రణ చేసిన మట్వాడ సిఐ గోపిని అభినందించి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ప్రధానార్చకులు శ్రీభద్రకాళి శేషు, 11వ డివిజన్ కార్పోరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, ఈవి శ్రీనివాస్, దేవాలయ అర్చకులు, సిబ్బంది, వందలాది మంది భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లీగల్ సెల్ గొప్పగా వాధించింది: ఎర్రబెల్లి దయాకర్ రావు



**హనుమకొండ: (జై భీమ్ న్యూస్)**

ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్ట్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హస్తం ఉందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవాలని కుట్రలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్‌ను బద్నామ్ చేయాలనే తమ ఎమ్మెల్యేపై తప్పుడు కేసులు పెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొద్దీ రోజులే ఉంటుందని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ఒత్తిడితోనే పోలీస్‌లు తప్పుడు కేసులు పెడుతున్నారని ఫైర్ అయ్యారు. కౌశిక్‌రెడ్డికి బెయిల్ విషయంలో బీఆర్ఎస్ లీగల్ సెల్ కోర్టులో గొప్పగా వాధించడంతో విజయం సాధించామని అన్నారు. న్యాయం గెలిచిందని చెప్పారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తన్ని తరిమి కొట్టే రోజులు త్వరలోనే వస్తాయని ఎర్రబెల్లి దయాకర్ రావు హెచ్చరించారు.

# కొనసాగుతున్న రైతుభరోసా నగదు జమ

## 9ఎకరాల వరకు ఉన్నవారికి నగదు బదిలీ

**హైదరాబాద్,జూన్21(జై భీమ్ న్యూస్):**

అన్నదాతలను ఆర్థికంగా ఆదుకునేందుకు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ప్రవేశపెట్టి నగదును జమ చేస్తోంది. ఈ ప్రక్రియలో భాగంగా 9 ఎకరాల వరకు ఉన్న రైతులకు నగదు జమ అయ్యింది. రైతు భరోసాలో భాగంగా రైతుల ఖాతాల్లో ప్రభుత్వం నిధులు జమ చేస్తోంది. గత కొద్దిరోజుల నుంచి ఎకరాల వారీగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయి. శుక్రవారం 7 ఎకరాల వరకు పొలం ఉన్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి. ఇందుకోసం ప్రభుత్వం 905.89 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి తుమ్మల తెలిపారు శనివారం 9 ఎకరాల వరకు పొలం ఉన్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి. ప్రభుత్వం ఇప్పటి వరకు 66.19 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసింది. గురువారం నాడు 4,43,167 మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేసింది. భూమి పరంగా .. 106 లక్షల ఎకరాలకు పంట సహాయం అందించినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

# ఇకపై అన్నింటికీ ఒకటే ఎమర్జెన్సీ నెంబర్.. కొత్త నెంబర్ ఇదే !

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు ప్రభుత్వం ఒక టోల్ ఫ్రీ నెంబర్ తీసుకొచ్చింది. ఎమర్జెన్సీ సేవల కోసం ఒకే టోల్‌ఫ్రీ నంబర్ - 112ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇప్పటి వరకు పోలీస్ సహాయం (100), అంబులెన్స్ (108), మహిళల భద్రత (181).. బాలల హక్కుల పరిరక్షణ (1098), ప్రకృతి విపత్తుల (1077) వంటి విభిన్న సేవల కోసం వేర్వేరు నంబర్లను ప్రజలు ఉపయోగించేవారు. అయితే ఇప్పుడు వీటి స్థానంలో ఒక్కటే నంబర్ - 112 కొనసాగనుంది. ఈ మార్పుతో అన్ని అత్యవసర సేవలకు వేగంగా.. సమర్థవంతంగా స్పందించేందుకు ఏర్పాట్లు చేశారు. తెలంగాణ డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. ఇప్పటి నుంచి రాష్ట్రంలో 112 నంబర్‌ను యాక్టివ్ మోడ్‌లో అమలు చేస్తున్నామని తెలిపారు. 112 నంబర్‌కు ఫోన్ చేయగానే, కాల్ కేంద్రం లొకేషన్‌ను జీపీఎస్ ఆధారంగా ట్రాక్ చేసి.. సంబంధిత పోలీస్ స్టేషన్, అంబులెన్స్ లేదా ఫైర్ సర్వీసులకు సమాచారం పంపుతుంది. అత్యవసర పరిస్థితుల్లో రిస్పాన్స్ టైమ్‌ను గణనీయంగా తగ్గించేందుకు అవసరమైన మౌలిక వసతులు, టెక్నాలజీ టూల్స్‌తో వ్యవస్థను అప్‌గ్రేడ్ చేశారు. కాల్‌కు స్పందించడానికి ప్రత్యేకంగా ట్రైయిన్డ్ సిబ్బంది 24/7 విధులలో నియమితులయ్యారు. ఆండ్రాయిడ్ లేదా ఐఓఎస్ స్మార్ట్‌ఫోన్లలో ప్యానిక్ బటన్ని నొక్కినట్లయితే వెంటనే 112కు కాల్ అవుతుందని స్పష్టం చేశారు. అలాగే 112 ఇండియా ఆప్ ను డౌన్‌లోడ్ చేసుకుని, రిజిస్టర్ చేసుకున్నట్లయితే... ఒకే టచ్‌తో పోలీసులు, అంబులెన్స్, ఫైర్ సేవలు అందుబాటులోకి వస్తాయి. మహిళల కోసం ప్రత్యేకంగా ఎస్ఓఎస్ ఫీచర్లు, ఫేక్ కాల్ సిస్టమ్ వంటి భద్రతా ఫీచర్లు కూడా అందుబాటులో ఉన్నాయి. మరోవైపు స్కూళ్లు, కాలేజీలు, కమ్యూనిటీ హాల్స్ లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోషల్ మీడియా, పత్రికలు, టీవీ చానళ్లలో ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ అవగాహన వాహనాల ద్వారా సమాచారాన్ని అందిస్తున్నామని స్పష్టం చేశారు.

112 Emergency Response Support System
One India, One Emergency Number 112

# కేయూ బోధనేతర ఇతర ఉద్యోగుల సంఘాల ఎన్నికల ఫలితాలు వెల్లడి

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**


కాకతీయ విశ్వవిద్యాలయ బోధనేతర ఉద్యోగుల సంఘాల ఎన్నికల పలితాలను రిటర్నింగ్ ఆఫీసర్ ఆచార్య రాజేందర్ కట్ల ప్రకటించారు. నాన్ టీచింగ్ ఉద్యోగుల సంఘాల ఎన్నికల లో ప్రెసిడెంట్ గా బి. నవీన్ కుమార్ తన ప్రత్యర్థి జి.నిరంజన్ పై, వైస్ ప్రెసిడెంట్ గా యూనుస్ మహమ్మద్ తన ప్రత్యర్థి పి.భాస్కర్ పై, జనరల్ సెక్రటరీ గా వి. తిరుపతి తన ప్రత్యర్థి అక్రం అహ్మద్ సయ్యద్ పై, జాయింట్ సెక్రటరీ (ఆర్గనైజింగ్) గా ఎ. సతీష్ బాబు తన ప్రత్యర్థి బి. రాజు పై, జాయింట్ సెక్రటరీ (రీక్రియేషన్) గా టి. ప్రభాకర్ తమ ప్రత్యర్థులు జి.మధుకర్, పి. సుషీల్ పై, జాయింట్ సెక్రటరీ (మహిళా) గా బి. కృష్ణవేణి తమ ప్రత్యర్థి సిహెచ్. దేవమ్మ, గౌసియ బేగం పై, ట్రెజరర్ గా టి. దామోదర్ తన ప్రత్యర్థి సిహెచ్ ప్రవీణ్ కుమార్ పై విజయం సాదించినట్టు, వీరు రెండు సంవత్సరాల కాల పరిమితి ఉంటుంది అని ఆచార్య రాజేందర్ వెల్లడించారు. అదే విధంగా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ ఎన్నికల లో ప్రెసిడెంట్ గా పి. గుమ్మయ్య, వైస్ ప్రెసిడెంట్ గా పి. అంకుష్ (ఏకగ్రీవం), జనరల్ సెక్రటరీ గా బి. మొగిలి (ఏకగ్రీవం), జాయింట్ సెక్రటరీ (ఆర్గనైజింగ్) గా మహమద్ వలిపాష, జాయింట్ సెక్రటరీ (మహిళా) గా జి. మల్లికాంబ (ఏకగ్రీవం), జాయింట్ సెక్రటరీ (రీక్రియేషన్) గా ఎన్. అయిలయ్య, ట్రెజర్ర్ గా టి. తిరుమల్ శ్రీనివాస్ సింగ్ ఎన్నిక అయినట్టు రిటర్నింగ్ ఆఫీసర్ ఆచార్య రాజేందర్ వెల్లడించారు, పలువురు బోధనా, బోధనేతర ఉద్యోగులు వీరిని అబినందించారు, లెక్కింపు ప్రక్రియలో పలువురు సహాయ రిజిస్ట్రార్ లు, లైబ్రరీ అసిస్టెంట్ లు పాల్గొన్నారు, వీరిని రిటర్నింగ్ ఆఫీసర్ ఆచార్య రాజేందర్ అబినందించారు.



# తెలంగాణ పోలీస్ అకాడమీలో 11వ ప్రపంచ యోగా దినోత్సవం

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

శనివారం రోజున 11 వ ఇంటర్నేషనల్ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ పోలీస్ అకాడమీలోని క్రీడా భవన్ లో పోలీస్ అధికారులు, అకాడమీ సిబ్బందితో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు వాణిబాల, నిఖిల్ మిశ్రా, మోనికా, పురుషోత్తం, శ్రీని, దేవశిష్ మరియు నిశ్చల యోగ చేయించినారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ అభిలాష బిష్త్ ఐ.పీ.ఎస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ మాట్లాడుతూ యోగా వలన ప్రతిఒక్కరికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి అన్నారు. ముఖ్యంగా శారీరకమైన సమస్యలు ఉంటే యోగ చేయటంవలన అవి తొలిగిపోయే అవకాశం ఉన్నదని తెలిపారు. యోగ చేయటం అనేది మన సంస్కృతిలో భాగమని తెలిపారు. యోగా చేయడం ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని కోరారు. యోగా అభ్యాసం ముగిసిన తర్వాత ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులకు అకాడమీ మెమోంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అభిలాష బిస్త్ ఐ.పీ.ఎస్, జాయింట్ డైరెక్టర్ మురళీధర్ ఐ.పీ.ఎస్, డిప్యూటీ డైరెక్టర్ లు వెంకటేశ్వర్లు, శ్రీదేవి మరియు ఏ డి లు, డీఎస్పీ లు ఆఫీసు సిబ్బంది పాల్గొని 11 వ ఇంటర్నేషనల్ యోగా డే ను విజయవంతం చేశారు.



# అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వారోత్సవాల భాగంగా, రెండవ రోజు ౧ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజన భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి జయంతి అధ్యక్షత వహించగా, యోగ శిక్షకులు గురూజీ ప్రభు చైతన్య, ఆయుష్ శాఖ శిక్షకులు అందరికీ యోగాసనాల శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా యోగ ప్రత్యేకతపై జిల్లా సంక్షేమ అధికారి స్పష్టంగా వివరించారు. ఈ యోగ కార్యక్రమంలో సీడీపీఓ విశ్వజ, సీడీపీఓ స్వాతి, నర్సింగ్ ఆఫీసర్ అరుణ కుమారి, అంగన్వాడీ సూపర్వైజర్లు, డీసీపీఓ ఇంచార్జ్ ప్రవీణ్, ఎఫ్ఆర్ఓ రవికృష్ణ, విమెన్ హబ్ కోఆర్డినేటర్ కల్యాణి, పోషణ అభియాన్ డీసీ సుమలత, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ భాస్కర్, సఖి అడ్మిన్ హైమవతి, నషాముక్త్ భారత్ అభియాన్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ తేజస్విని, అంగన్వాడీ టీచర్లు, రాజేష్, రజిత, దివ్యాంగ బాలబాలికలు, వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పాల్గొన్న వారందరికీ యోగం పట్ల అవగాహన పెరిగింది. ఆరోగ్యకర జీవనశైలికి యోగం ఎంతో ఉపయోగపడతుందని అందరూ అభిప్రాయపడ్డారు.



# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టుపై స్పందించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



సుబేదారి పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని కలిసి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శంషాబాద్ విమానాశ్రయంలో హుజురాబాద్ ఎమ్మెల్యే “పాడి కౌశిక్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య..!

**సీఎం రేవంత్ నిరంకుశ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నా..**

ఈ ముఖ్యమంత్రి అక్రమాలను, మంత్రుల అవినీతిని, కాంగ్రెస్ నేతల దుర్మార్గాలను అడుగడుగునా కేటీర్, హరీష్ రావు, కౌశిక్ రెడ్డి గార్లు ప్రశ్నిస్తున్నారు కాబట్టే వారి పై కక్షకట్టి అక్రమ కేసులు బనాయిస్తున్నారు.ఈ కాంగ్రెస్ పాలన వలన రాష్ట్రం దివాలా తీసి మొత్తం అవినీతివఓయమైపోయింది. స్థానిక ఎలక్షన్లు జరపకుండా గ్రామాలకు వచ్చే నిధులు ఆగిపోయాయి. రుణమాఫీ సగం చేసి మొత్తం చేశామని మోసం చేస్తున్నారు. స్థానిక ఎలక్షన్లు ఉన్నాయి అని చెప్పి రైతుబంధువేసి ఏదో లబ్ది పొందడానికి రైతులను మోసం చేస్తున్నారు. స్థానిక ఎలక్షన్ల అని చెప్పి ఈ అరెస్టులో పర్వాన్ని కొనసాగించడం ఈ ప్రభుత్వానికి ఎప్పటికీ మంచిది కాదు. నీ హైకమండే నువ్వు ఫెయిల్ అయ్యావ్ అని అంటున్నారు. నా ఈ 40 సంవత్సరాల రాజకీయ అనుభవంలో నీలాంటి దరిద్ర పాలన ఎప్పుడూ చూడలేదు. నాయకత్వం సరిగా లేకనే ఈ ప్రభుత్వం ఫెయిల్ అయిపోయింది. గత ఏడాదిన్నర కాలంగా కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు చేస్తున్న అన్యాయాలపై నిలదీస్తున్న కౌశిక్ రెడ్డిని తప్పుడు కేసులతో ఇబ్బంది పెట్టే కుట్ర అనేక నెలల నుంచి కొనసాగుతూనే ఉంది. ఇలాంటి చిల్లర చేష్టలు, పనికిరాని కేసులు, బీఆర్ఎస్ నేతల సంకల్పాన్ని, మనోధైర్యాన్ని ఎప్పటికీ దెబ్బతీయలేవు. ఇందిరమ్మ రాజ్యమని చెప్పుకునే రేవంత్ ఎమర్జెన్సీని తలపించేలా ప్రశ్నించే గొంతులపై అణచివేత చర్యలతో ప్రజాక్షేత్రంలో అబాసపాలవుతున్నాడు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేని తన చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే రేవంత్ ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నాడు. అసమర్ధ ముఖ్యమంత్రి ఆదేశాలతో అరెస్టు చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలి. మాకు గౌరవ న్యాయస్థానాలపై సంపూర్ణ నమ్మకం ఉంది. మాపై, మా నేతలపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా అవి కోర్టుల్లో నిలబడే అవకాశమే లేదు. ఎన్ని వందల తప్పుడు కేసులు పెట్టినా రేవంత్ నియంత పాలన పై, బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుంది అన్నారు.



# నా బాడీ నా ఇష్టం : శృతిహాసన్

కమల్ హాసన్ గారాల పట్టి శృతి హాసన్ ఎంత స్ట్రైట్ ఫార్వార్డ్ అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తనకు సంబంధించిన ఏ విషయం అయిన నిర్మొహమాటంగా చెప్పేస్తుంది. మల్టీ టాలెంటెడ్ అయిన శృతి హాసన్ టీనేజ్‌లో ఉన్నప్పుడే సింగర్‌గా కెరీర్‌ను మొదలు పెట్టింది. ఆ తర్వాత స్వయంగా ఎన్నో ఆల్బమ్‌లను కూడా రూపొందించింది. ఈ క్రమంలోనే 'హే రామ్' అనే చిత్రంలో చిన్న పాత్రతో నటిగా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ లక్ అనే హిందీ చిత్రంలో నిపించింది. ఇక, తెలుగులో వచ్చిన 'అనగనగా ఓ ధీరుడు'తో శృతి హీరోయిన్‌గా జర్నీని స్టార్ట్ చేసింది. అయితే పవన్ కళ్యాణ్ సరసన నటించిన గబ్బర్ సింగ్ చిత్రం శృతి హాసన్ ఫేట్‌ని మార్చేసింది అని చెప్పాలి. కుర్ర హీరోలతోనే కాకుండా సీనియర్ హీరోలతో కూడా శృతి హాసన్ సినిమాలు చేస్తుంది. ఆ మధ్య ప్రభాస్‌తో 'సలార్', బాలకృష్ణతో 'వీరసింహారెడ్డి', చిరంజీవితో 'వాల్తేరు వీరయ్య' మూవీలతో హ్యాట్రిక్ హిట్లు కొట్టింది. త్వరలో సలార్2తో సందడి చేయనుంది. అయితే కెరీర్ పరంగా శృతికి పెద్ద సమస్యలేమి లేవు కాని పర్సనల్ లైఫ్‌లోనే డిస్ట్రబెన్స్ ఎక్కువ అవుతుంది. అప్పట్లో విదేశీ గాయకుడు మైకేల్ కోర్సలేతో డేటింగ్ చేసిన ఈ అమ్మడు అతడిని కమల్ హాసన్‌కు పరిచయం కూడా చేసింది. దాంతో శృతి హాసన్, మైకేల్ కోర్సలే పెళ్లి చేసుకుంటారని అంతా అనుకోగా, కొద్ది రోజులకే వీళ్లు బ్రేకప్ చెప్పుకున్నారు.మైకేల్‌తో విడిపోయిన తర్వాత శృతి హాసన్.. డూడుల్ ఆర్టిస్టు అయిన శాంతను హజారికాతో ప్రేమాయణం కొనసాగించింది. అతడితో ఎంజాయ్ చేసిన ఫోటోలు అన్ని కూడా సోషల్ మీడియాలో షేర్ చేసేది. అతడితో రొమాంటిక్‌గా గడిపింది. కాని ఎందుకో ఏమో శాంతనుకు శృతి హాసన్ బ్రేకప్ చెప్పేసింది. అయితే తాజాగా శృతి హాసన్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేసింది. టీనేజ్ లో ఉన్నప్పుడు నా ముక్కు నాకు నచ్చకపోవడంతో 'సర్జరీ' చేయించుకున్నాను అని తెలిపింది. ఇక ముఖం మరింత అందంగా కనిపించేందుకు పిల్లర్స్ కూడా వాడాను. కొంత మంది వీటిని బయటకి చెప్పుకోవడానికి ఇష్టపడరు. కానీ నేను అలా కాదు నా నాబాడీ నా ఇష్టమన్నారు శృతిహాసన్.



## పెళ్లి తర్వాత మెగా కోడలి మొదటి సినిమా

మెగా కోడలు లావణ్య త్రిపాఠి పెళ్లి తర్వాత కొన్ని రోజులు సినిమాలకు బ్రేక్‌నిచ్చిన విషయం తెలిసిందే. 2023లో వరుణ్ తేజ్‌తో కలిసి వివాహ బంధంలో అడుగుపెట్టిన లావణ్య సుమారు ఏడాదిపాటు సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. అయితే పెళ్లి తర్వాత మెగా కోడలిగా రీ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలిపింది. లావణ్య ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం సతీ లీలావతి(). భీమిలీ కబడ్డీ జట్టు సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న తాతినేని సత్య ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాలపై నాగమో హన్ బాబు.ఎమ్, రాజేష్.టి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు మేకర్స్. ఈ ఫస్ట్ లుక్‌లో లావణ్య కోపంతో అరుస్తున్నట్లు కనిపిస్తుంది. అయితే మూవీ భార్య భర్తలమధ్య ఉన్న అనుబంధం ఆధారంగా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. మలయాళ నటుడు దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీకి మిక్కీ జె. మేయర్ సంగీతం అందిస్తుండగా, సినిమాటోగ్రాఫర్‌గా బినేంద్ర మీనన్, ఎడిటింగ్ బాధ్యతలను సతీష్ సూర్య చేపడుతున్నారు. మరోవైపు లావణ్య- వరుణ్ దంపతులు త్వరలోనే తల్లిదండ్రులం కాబోతున్నట్లు ఇటీవల ప్రకటించారు.



## కుబేరా సినిమాపై శేఖర్ కమ్ముల స్పందన ఇలా

దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందించిన 'కుబేరా' చిత్రం శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. ధనుష్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రంలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించగా.. నాగార్జున, జిమ్ సర్భ్ ప్రత్యేక పాత్రల్లో నటించారు. ఈ సినిమా చూసిన అభిమానులు చాలా రోజుల తర్వాత తెలుగులో ఒక మంచి సినిమా వచ్చింది అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే ఈ సినిమాకు వచ్చిన రెస్పాన్స్ సందర్భంగా చిత్రయూనిట్ నేడు సక్సెస్‌మీట్‌ను ఏర్పాటు చేసింది. మీట్‌లో నాగార్జునతో పాటు దర్శకుడు శేఖర్ కమ్ముల పాల్గొని కుబేరని హిట్ చేసినందుకు ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు. అయితే ఈ సినిమా రన్‌టైం (181 నిమిషాలు) ఎక్కువగా ఉందని సోషల్ మీడియాలో కామెంట్లు వినిపిస్తున్న విషయం తెలిసిందే. సినిమా రన్‌టైం కాస్త తగ్గించి ఉంటే బాగుండేదని టాక్ వినిపిస్తుంది. అయితే ఈ విషయంపై తాజాగా స్పందించారు శేఖర్ కమ్ముల. కుబేర రన్‌టైం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ సినిమా కథ అనుకున్నప్పటి నుంచి రియాలిటీకి దగ్గరగా తీయాలి అనుకున్నాం. అందుకే అల తెరకెక్కించాం. ఈ సినిమా రన్‌టైం విషయంలో కామెంట్స్ వినిపిస్తున్న మాటా నిజమే కానీ. ఎంతవరకు కత్తిరించాలో.. ఎంత చూపించాలి అనేది దర్శకుడికి అతడి టీమ్‌కి తెలియనిది కాదు. అందుకే సినిమాను కత్తిరించకుండా ఉంచాం. అప్పుడే సినిమాకి న్యాయం చేసినట్లు ఉంటుంది. ప్రేక్షకులకు సినిమా నచ్చితే రన్‌టైం గురించి ఆలోచించరంటూ శేఖర్ చెప్పుకోచ్చాడు.





## వరుస సినిమాలతో..

# ప్రియాంక మోహన్ బిజీ

ప్రియాంక మోహన్.. స్టార్ హీరోలతో వరుసగా సినిమాలు చేస్తోంది ఈ అమ్మడు. పేరుకు మలయాళ నటినే అయినా పక్కింటమ్మాయిలా కనిపిస్తూ తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరవవుతోంది. తన అందం, అభినయంతో టాలీవుడ్ లో క్రమంగా స్టార్ హీరోయిన్ గా ఎదుగుతోంది. కెరీర్ ప్రారంభంలోనే నాని, శర్వానంద్ లాంటి ప్రామిసింగ్ హీరోలతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంది. ఈ అందాల తార ఇప్పుడు ఏకంగా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సినిమాలో హీరోయిన్ ఛాన్స్ కొట్టేసింది. స్టైలిష్ డైరెక్టర్ సుజిత్ తెరకెక్కిస్తోన్నతెరకెక్కిస్తోన్న ఓజీలో ఈ బ్యూటీనే మెయిన్ హీరోయిన్ గా ఎంపికైంది ప్రియాంక మోహన్. చివరిగా సరిపోదా శనివారంతో బ్లాక్ బస్టర్ మూవీని ఖాతాలో వేసుకుంది ప్రియాంక అరుళ్ మోహన్. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉండే ఆమె రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. మొన్నటివరకు గ్లామర్ డోస్ కు దూరంగా ఉండే ఈ అమ్మడు ఇప్పుడు తన బ్యూటీ ఫుల్ ఫోటోలతో అభిమానులను మెప్పిస్తుంది. 2019లో కన్నడ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది ప్రియాంక మోహన్. అదే సంవత్సరం న్యాచురల్ స్టార్ నాని 'గ్యాంగ్ లీడర్' సినిమాతో తెలుగు సినిమాకు పరిచయమైందీ అందాల తార. ఆతర్వాత శర్వానంద్ తో శ్రీకారం సినిమాలో నటించింది. ఆతర్వాత టాలీవుడ్ లో గ్యాప్ ఇచ్చింది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు అభిమానులను కవ్విస్తున్నాయి. చీరకట్టులో అందాలు ఒలకబోస్తూ క్రేజీ ఫోటోలను పంచుకుంది. ఈ ఫోటోల పై నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. అమ్మడి అందాలను పొగుడుతూ కామెంట్స్ చేస్తున్నారు.